


# నిజం చెప్తాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 14-05-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 140 | పేజీలు: 4 | వెల: రూ.1/-









# ఫైనల్లో పాక్‌పై టీమిండియా ఘన విజయం

యువరాజ్ సింగ్ నాయకత్వంలో భారత దిగ్గజ ఆటగాళ్లు చెలరేగిపోయారు. వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ ఫైనల్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ ను చిత్తు చేశారు. శనివారం (జులై 13)న జరిగిన ఫైనల్ మ్యాచ్ లో భారత్ ఛాంపియన్స్ టీమ్ 5 వికెట్ల తేడాతో పాకిస్తాన్ ఛాంపియన్స్ పై ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో భారత ఛాంపియన్లు ట్రోఫీపై తమ పేరును నిలబెట్టుకున్నారు. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన పాకిస్తాన్ మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత్‌కు 157 పరుగుల టార్గెట్ ను విధించింది. టీమిండియా 19.1 ఓవర్లలో కేవలం 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. తద్వారా లీగ్ రౌండ్‌లో పాక్ చేతలో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకోవంతో పాటు ఛాంపియన్ షిప్ టైటిల్ ను టీమిండియా సొంతం చేసుకుంది. భారత్ తరఫున అంబటి రాయుడు 30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 50 పరుగులు చేశాడు. రాబిన్ ఉతప్ప 10 పరుగులు చేశాడు. సురేష్ రైనా 4 పరుగులు చేసి వెనుదిరిగాడు. గురుకీరత్ మాన్ 34 పరుగులు చేశాడు. యూసుఫ్ పఠాన్ 16 బంతుల్లో 30 పరుగులు చేసి భారత్‌ను విజయానికి చేరువ చేశాడు. చివర్లో కెప్టెన్ యువరాజ్ సింగ్, ఇర్ఫాన్ పఠాన్ లు భారత్‌కు విజయాన్ని అందించారు. ఇర్ఫాన్ విన్నింగ్ షాట్ కొట్టాడు. యువరాజ్ 15 పరుగులు, ఇర్ఫాన్ 5 పరుగులు చేశారు. పాకిస్థాన్ బౌలర్లలో అమిరాన్ యమీన్ 2 వికెట్లు తీశాడు. సయీద్ అజ్మల్, వాహబ్ రియాజ్, షోయబ్ మాలిక్ తలో వికెట్ తీశారు.

కాగా, అంతకుముందు టాస్ గెలిచిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. పాకిస్థాన్ తరఫున షోయబ్ మాలిక్ అత్యధికంగా 41 పరుగులు చేశాడు. కమ్రాన్ అక్మల్ 24, మక్సూద్ 21, మిస్బా ఉల్ హక్ 18, సోహైల్ తన్వీర్ 19లి, షర్జీల్ ఖాన్ 12 పరుగులు చేశారు. భారత్ తరఫున అనురీత్ సింగ్ 3 వికెట్లు తీశాడు. ఆర్ వినయ్ కుమార్, నేగి, ఇర్ఫాన్ పఠాన్ చెరో వికెట్ తీశారు





మునుగుతున్న వేమగిరి తోట వీధులు 6

# నిజం చెప్తుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

అటుకెక్కిన అధికారుల పాలన పడకేసిన పారిశుధ్యం 5

సూర్యాపేట | ఆదివారం | 14-07-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 140 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## నగరంలో మరో భారీ మోసం

**ఉద్యోగాల పేరుతో వసూళ్లు**

**బోర్డు తిప్పేసిన జాగృతి కన్సల్టెన్సీ**

హైదరాబాద్,జూలై13( నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ నగరంలో మరో భారీ మోసం బయటపడింది. ఈమధ్య కాలంలో కొందరు దుండగులు నిరుద్యోగుల్ని టార్గెట్ చేసుకొని భారీ మోసాలకు పాల్పడుతున్నారు. మంచి జీతాలిచ్చే పెద్ద పెద్ద కంపెనీల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ శఠగోపం పెడుతున్నారు. వారిని నమ్మించేందుకు.. ఫేక్ కంపెనీలను సైతం సృష్టిస్తున్నారు. తీరా తమ చేతికి డబ్బులందాక.. బోర్డు తిప్పేస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి మోసమే తాజాగా హైదరాబాద్‌లో వెలుగు చూసింది. ఉద్యోగాల పేరుతో యువత నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి, ఓ కన్‌స్టలెన్సీ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు. జూబ్లీహిల్స్ లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఓ ఐటీ కంపెనీ ఉంది. ఉద్యోగాలు ఇస్తాం.. ఉద్యోగాలు ఇప్పిస్తాం అంటూ భారీ ఎత్తున డిజిటల్ అండ్ సోషల్ మీడియాలో ప్రచారం చేసింది. నమ్మిన నిరుద్యోగులు కంపెనీకి పోటెత్తారు. ఇక్కడే తన కుట్రను అమలు చేసింది జాగృతి కన్‌స్టలెన్సీ. ఉద్యోగం ఊరికే రాదు.. 2 లక్షల రూపాయల డిపాజిట్ చేయాలని కండీషన్ పెట్టింది. ఐటీ కంపెనీ.. ఐటీ కంపెనీలో ఉద్యోగం కదా అని.. 12 వందల మంది నిరుద్యోగులు.. తలా 2 లక్షల రూపాయలు కట్టారు. 2 లక్షలు కట్టినోళ్లకు ఫేక్ ఆఫర్ లెటర్స్ తో ఉద్యోగాలు ఇచ్చింది.. ఆఫీసుల్లో సీట్లు కూడా ఏర్పాటు చేసింది. కాకపోతే జీతాలు మాత్రమే ఇవ్వలేదు.. మూడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవటంతో కంపెనీని నిలదీశారు ఉద్యోగులు. జీతాలు అయినా ఇవ్వండి లేదంటే మేం కట్టిన 2 లక్షల రూపాయలు అయినా తిరిగి ఇవ్వండి అంటూ డిమాండ్ చేశారు

➤ మిగతా 2వ పేజిలో..

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

- పిల్లలను మొబైల్ ఫోన్ల కు దూరంగా ఉంచాలి
- సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణం
- స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూలై13 ( నిజం చెపుతాం న్యూస్ )

డ్రగ్స్‌పై యుద్ధం ప్రకటించాలి.. మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎవరికి వారు సీరియస్‌గా దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జేఎన్టీయూలో స్టూడెంట్ వాలంటరీ పోలీసింగ్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ఉండే సమస్యలను మనమే గుర్తించి పరిష్కరించుకుంటే దుష్ఫలితాలను నివారించుకోవచ్చు అని సీఎం తెలిపారు. సమాజంలో పెడధోరణులకు టెక్నాలజీ కూడా ఓ కారణంగా మారింది. పిల్లలను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచితే చాలా సమస్యలను నివారించవచ్చన్నారు. కుటుంబ వ్యవస్థ విచిన్నం కావడమే చిన్నారుల మానసిక బలహీనతలను కారణం. చిన్నారుల మానసిక దృఢత్వానికి ఉమ్మడి కుటుంబం తోడ్పడుతుంది. పిల్లలను మానసికంగా సంసిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. ఇందు కోసం పిల్లలకు సోషల్ పోలీసింగ్, కమ్యూనిటీ పోలీసింగ్ నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలేజీల్లో సబ్జెక్ట్ నేర్పించడమే కాదు.. మోరల్ పోలీసింగ్ కూడా నేర్పించాలి. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించే వ్యవస్థ ఉండాలని నిర్వాహకులకు సూచించాం. స్కూళ్లు, కాలేజీల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అవసరం ఎంతో ఉంది. పోలీసులకు సమాచారం చేరవేసేలా వ్యవస్థను తయారు చేసుకుంటే.. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చవచ్చు. డ్రగ్స్ నియంత్రణకు ప్రభుత్వం తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరోను ఏర్పాటు చేసింది. డ్రగ్స్ పై ప్రభుత్వం యుద్ధమే ప్రకటించింది. మీ అన్నగా పిలుపునిస్తున్నా? డ్రగ్స్ నిర్మూలనకు సహకరించండి. ఉద్యమాల



గడ్డ తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి. అన్ని ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో కేరళ

➤ మిగతా 2వ పేజిలో..

## జులై 19 నుంచి మహిళల ఆసియా కప్

**టోర్నీకి శ్రీలంక ఆతిథ్యం**

న్యూఢిల్లీ,జూలై13( నిజం చెపుతాం న్యూస్ )

మహిళల ఆసియా కప్ తొమ్మిదో ఎడిషన్ జులై 19 నుంచి ప్రారంభం కానుంది. టీ20 ఫార్మాట్‌లో నిర్వహించే ఈ టోర్నీకి శ్రీలంక ఆతిథ్యమివ్వనుంది. సెమీ ఫైనల్స్, ఫైన ల్‌తో కలిపి మొత్తం 15 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. జులై 28న ÷నైల్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. జులై 19న చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్ ఢీకొననున్నాయి. ఈ మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీలంక క్రికెట్ బోర్డు అభిమానులకు అదిరిపోయే శుభవార్త చెప్పింది. టోర్నీలో అన్ని మ్యాచ్‌లకు అభిమానులకు ఫ్రీ ఎంట్రీ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. మహిళల క్రికెట్‌కు ఆదరణ పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని శ్రీలంక క్రికెట్ బోర్డు ఉపాధ్యక్షుడు, ఆసియా కప్ టోర్నమెంట్ డైరెక్టర్ రవిన్ విక్రమరత్నె పేర్కొన్నారు. ఉచిత ప్రవేశం కల్పించడంతో భారత్ - పాక్ మ్యాచ్‌కు అభిమానులు పోటెత్తే అవకాశముంది. ఈ ఆసియా కప్‌లో ఎనిమిది జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. గ్రూప్ ఎలో భారత్, పాకిస్థాన్, నేపాల్, యూఏఈ ఉండగా.. గ్రూప్ బిలో బంగ్లాదేశ్, శ్రీలంక, మలేసియా, థాయ్‌లాండ్ ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీ÷నైల్స్‌లో తలపడతాయి. అన్ని మ్యాచ్‌లు దంబుల్లాలో జరగనున్నాయి. టీమ్‌ఇండియా మిగతా మ్యాచ్‌ల విషయానికొస్తే జులై 21న యూఏఈతో, 23న నేపాల్‌తో తలపడనుంది. ఈ టోర్నీ కోసం బీసీసీఐ 15 మంది సభ్యులతో భారత జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. నలుగురిని ట్రావెలింగ్ రిజర్వ్‌లుగా ఎంపిక చేసింది.

➤ మిగతా 2వ పేజిలో..

## ఆధునీకరణతో పూర్తి కావచ్చిన చర్లపల్లి రైల్వే స్టేషన్



➤ మిగతా 2వ పేజిలో..

**ఫోటోలు షేర్ చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్,జూలై13( నిజం చెపుతాం న్యూస్ )

చర్లపల్లి రైల్వే స్టేషన్ ఆధునీకరణకు నోచుకుంది. దీంతో ఇక సికింద్రాబాద్‌పై ఒత్తిడి తగ్గనుంది. ఈ క్రమంలో జంట నగరవాసులకు త్వరలో మరో రైల్వేస్టేషన్ అందుబాటులోకి రాబోతోంది. చర్లపల్లి రైల్వే టర్మినల్ ఆధునీకరణ పనులు దాదాపు పూర్తి కావచ్చాయి. ఎన్నికలకు ముందే ప్రారంభం కావాల్సిన ఈ స్టేషన్.. త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ఈనేపథ్యంలో చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు సంబంధించిన చిత్రాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# మంచి చేయాలనుకునే వారికి స్వాగతం

- ఎపిలో అంతా కలసి అభివృద్ధి చేసుకుందాం
- సేవ చేసేందుకే భగవంతుడు పునర్జన్మ ఇచ్చాడు
- కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో చంద్రబాబు

అమరావతి,జూలై13( ( నిజం చెపుతాం న్యూస్ )

మంచి చేయాలనుకునేవారికి ఇక స్పీడ్ బ్రేకర్లు ఉండవని సీఎం చంద్రబాబు తెలిపారు. గుంటూరు జిల్లా కొలనుకొండలోని హరేకృష్ణ గోకుల క్షేత్రంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'మంచి చేసే వారందరికీ ఆంధ్రప్రదేశ్ చిరునామాగా ఉంటుంది. మంచి చేసే వారంతా ఏపీలో ఇక ముందుకు రావాలి. అక్షయపాత్ర స్ఫూర్తితో అతి త్వరలో

అన్న క్యాంటీన్లను పునఃప్రారంభిస్తాం. హరేకృష్ణ సంస్థ దైవసేవతో పాటు మానవ సేవను సమానంగా చేస్తోంది. ఆధ్యాత్మికత ద్వారా వచ్చే మానసిక ఆనందం లేకపోతే ముందుకెళ్లలేం అన్నారు. దైవత్వాన్ని అందరిలో పెంపొందించేలా అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్ కృషి చేస్తున్నారు. 50 మంది ఐఐటీ



పట్టభద్రులు సేవా కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయం. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే ఆధ్యాత్మిక సేవలనూ కొనసాగించాలి. వేంకటేశ్వరస్వామి దయతోనే బాంబు పేలుళ్ల నుంచి బయటపడ్డానని ఈ సందర్భంగా చంద్రబాబు అన్నారు. పేదరిక నిర్మూలన నినాదమే తన లక్ష్యమన్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ప్రభుత్వంతోపాటు ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహాయంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిస్తామన్నారు. సమాజానికి ఇంకా ఏదో చేయాలనే

➤ మిగతా 2వ పేజిలో..



## ప్రభుత్వం మారింది...పనులు జాగ్రత్తగా చేయండి

**పాలకొల్లు ఆస్పత్రి నిర్మాణాలు పరిశీలించిన మంత్రి నిమ్మల**

భీమవరం,జూలై13( నిజం చెపుతాం న్యూస్ )

:కూటమి ప్రభుత్వంలో పనులన్నీ నాణ్యతగా జరగాల్సిందేనని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో వంద పడకల ప్రభుత్వాస్పత్రిని ఆయన తనిఖీ చేశారు. కొత్తగా చేపట్టిన భవన నిర్మాణ పనుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శ్లాబ్ నుంచి లీకవుతున్న వర్షపునీరు, నిల్వ ఉన్న నీటిని పరిశీలించారు. 'మీ ఇళ్ల నిర్మాణాలు ఇలాగే ఉంటాయా?' అంటూ అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో పనులన్నీ నాణ్యతగా

➤ మిగతా 2వ పేజిలో..

## కెయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

**ఆందోళనకు దిగిన విద్యార్థులు**

వరంగల్,జూలై13నిజం చెపుతాం న్యూస్ )

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడిన విషయం మరువక ముందే మరో ఘటన చోటుచేసుకున్నది. వర్సిటీలోని పోతన ఉమెన్స్ హాస్టల్‌లోని ఓ గదిలో అర్ధరాత్రి స్లాబ్ కుప్పకూ లింది. అయితే ఆ సమయంలో గదిలో ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం

➤ మిగతా 2వ పేజిలో..

## కెయూ వసతి గృహంలో ఊడిపడ్డ పెచ్చులు

➢ మొదటి పేజీ తరువాయి

తప్పింది. అయితే ఈ ఘటపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. హాస్టల్‌లో ఉండాలంటే ప్రాణాలమీదికి వస్తున్నదని, ఎన్నిసార్లు వర్సిటీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా లాభం లేకుండా పోతున్నదని చెప్పారు. హాస్టల్ వార్డెన్‌ను నిలదీశారు. పైకప్పు ఊడిన ఘటనపై విద్యార్థులు ఆందోళనకు దిగారు. రాణిరుద్రమదేవి హాస్టల్‌ను పరిశీలించడానికి వచ్చిన రిజిస్ట్రార్ మల్లారెడ్డిని నిలదిశారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆయనతో వాగ్వాదానికి దిగారు.

రిజిస్ట్రార్ గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు.కాగా, గత నెల 29న వర్సిటీ క్యాంపస్‌లోని ఉమెన్స్ హాస్టల్‌లో సీలింగ్ ఫ్యాన్ ఊడిపడటంతో పీజీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న లూనావత్ సంధ్య అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ఫ్యాన్ మీదపడంతో ఆమె తలకు తీవ్రగాయమైంది. తోటి విద్యార్థులు వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో హాస్టల్‌లోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడిన ఘటనపై కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. కేయూలోని రాణిరుద్రమ హాస్టల్‌ను శనివారం రిజిస్ట్రార్ మల్లారెడ్డి పరిశీలించారు. దీంతో విద్యార్థులు ఆయన్ను అడ్డుకున్నారు. హాస్టళ్లను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజిస్ట్రార్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. కేయూ రిజిస్ట్రార్ తో వాగ్వాదానికి దిగారు. శుక్రవారం కేయూ వసతిగృహంలోని ఓ గదిలో పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. ఆ సమయంలో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

# రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య






**ప్రతి జిల్లాకు ఇక ఎసి బస్సు సర్వీసులు**

**నల్లగొండలో బస్ సర్వీసులు ప్రారంభించిన పొన్నం**

నల్గొండ,జూలై13( నిజం చెపుతాం న్యూస్ )

రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నల్గొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన బస్సులను ప్రారంభించారు. నల్గొండ-హైదరాబాద్ మధ్య నాన్‌స్టాప్ ఏసీ, 3 డీలక్స్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కొత్తగా 1000 బస్సులు కొన్నామని, మరో 1500 బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు చెప్పారు. దసరా లోపు నల్గొండ జిల్లాకు 30 ఎక్స్‌ప్రెస్, 30 లగ్జరీ బస్సులు ఇస్తామని పేర్కొన్నారు.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఆర్టీసీ ఉద్యోగులకు 21 శాతం డీఏ ఇచ్చామన్నారు. రూ.280 కోట్ల బకాయిల్లో రూ.80 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన రూ.200 కోట్లను నెలాఖరులోగా చెల్లిస్తామని తెలిపారు. ఆర్టీసీలో 3,035 ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రం నుంచి లగ్జరీ బస్సులు నడుపుతామన్నారు. అన్ని జిల్లా కేంద్రాల నుంచి ఏసీ బస్సులు ప్రారంభిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇచ్చిన హామీ ప్రకారం మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. త్వరలో నల్గొండ జిల్లాకు మరిన్ని బస్సులు తెస్తామన్నారు. కొత్త బస్సుల్లో నల్గొండకు 100 కేటాయించాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

## ప్రభుత్వం మారింది...పనులు జాగ్రత్తగా చేయండి

➢ మొదటి పేజీ తరువాయి

జరగాల్సిందే నన్నారు. అనంతరం పాత ఆస్పత్రిలో రోగుల సమస్యలను మంత్రి నిమ్మల అడిగి తెలుసుకున్నారు. జగన్ ఐదేళ్ల విధ్వంసం ఆస్పత్రి నూతన భవన నిర్మాణాల్లోనూ కళ్లారా కనిపించిందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఏడాదిలో పూర్తి కావాల్సిన పనులు ఐదే÷-లళైనా

వైకాపా ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. పనుల పరిస్థితిని కలెక్టర్, వైద్యారోగ్య శాఖ కమిషనర్‌కు ఆయన ఫోనులో వివరించారు. సకాలంలో మిగిలిన పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. అంతకుముందు మంత్రి నిమ్మల రామానాయుడు శనివారం నరసాపురంలో పర్యటించారు. ముందుగా పట్టణంలోని హోటల్‌లో మంత్రి నిమ్మల రామానాయుడు సాధారణ మనిషిలా శనివారం టిఫిన్ చేశారు. పాలకొల్లు నుండి విజయవాడకు వెళుతుండగా, మార్గమధ్యంలోని నరసాపురం తేజ టిఫిన్ సెంటర్లో కారు ఆపి టిఫిన్ చేశారు. ఆయన రాకతో హోటల్ లో ఉన్న చుట్టుపక్కల ప్రజలు ఆశ్చర్యపోయారు. ఈ క్రమంలోనే పాలకొల్లులో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణానికి ముందే వర్షపునీరు నిల్వ ఉండటాన్ని చూశారు. టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరైన రూ. 12.60 కోట్లతో గత ప్రభుత్వంలో చేపట్టిన కొత్త భవన నిర్మాణ పనుల అస్తవ్యస్త తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. భవన స్లాబ్ నుంచి లీకేజ్ అవుతున్న వర్షం నీరు, పలుచోట్ల నిల్వ ఉన్న నీరు పరిస్థితులను స్వయంగా చూసిన మంత్రి మీ ఇంటి నిర్మాణాలు ఇదేవిధంగా ఉంటాయా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వం మారిందని పనులన్నీ నాణ్యతతో సవ్యంగా జరగాలని ఆదేశించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పాత ఆస్పత్రిలో బాలింతలను పలకరించి శిశువులను ఎత్తుకుని ముద్దాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ 5 ఏళ్ల విధ్వంసం.. అమరావతి, పోలవరంలోనే కాదు, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనుల్లోనూ కనిపిస్తోందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో భవన నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా జరిగాయని మంత్రి నిమ్మల ఆరోపించారు. ప్రారంభానికి నోచుకోకుండానే స్లాబ్ నుంచి వర్షపు నీరు లీకేజీ, నీరు నిల్వ వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో వంద పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచి కొత్త భవనానికి రూ. 12.60 కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి చెప్పారు. ఏడాది కాలంలో పూర్తి కావాల్సిన పనులు వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు గడిచిన నేటికీ ప్రారంభం కాలేదు అన్నారు. పనుల పరిస్థితి పై మంత్రి రామానాయుడు ఫోన్ చేసి జిల్లా కలెక్టర్, ఆరోగ్య, వైద్యశాఖ కమిషనర్ దృష్టికి వివరాలను తీసుకెళ్లారు.

## మంచి చేయాలనుకునే వారికి స్వాగతం

➢ మొదటి పేజీ తరువాయి

ఉద్దేశ్యంతోనే తిరుమల వెంకటేశ్వరస్వామి తనను కాపాడారన్నారు. తాను నమ్మేదేవుడు, ప్రార్థించే దేవుడు వేంకటేశ్వర స్వామి అని మరోసారి తెలిపారు. 2003లో తనపై 23 క్లైమోర్ మైన్స్ బాంబు బ్లాస్ట్ చేయాలని ప్లాన్ చేశారు. అప్పుడు తన ప్రాణాలను కాపాడింది తిరుమల వేంకటేశ్వరుడని గతాన్ని గుర్తు చేశారు. ఆది ఒక మిస్టరీ అని చెప్పారు.ప్రపంచానికి సేవలందించే అవకాశం కోసమే నాకు తిరిగి ప్రాణభిక్ష పెట్టారు. పేదరికం లేని సమాజ నిర్మాణమే అందరి నినాదం కావాలి. అక్షయపాత్ర ద్వారా ప్రతిరోజు 22 లక్షల మందికి భోజనం పెడుతున్నారు. అన్న క్యాంటీన్లను చిన్న ఫిర్యాదు లేకుండా అక్షయపాత్ర నిర్వహించిందని చంద్రబాబు తెలిపారు. హరేకృష్ణ సంస్థకు అన్నదానానికి దాతలు రూ.3 కోట్లు విరాళం ప్రకటించారు. పారిశ్రామికవేత్త పెనుమత్స శ్రీనివాస్‌రాజు రూ.కోటి విరాళం అందజేశారు. పూర్ టు రిచ్ స్ఫూర్తితో వంద కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు చెప్పారు. హరేకృష్ణ సంస్థకు సక్కు గ్రూపు రూ.కోటి విరాళం, యలమంచిలి కృష్ణమోహన్ గ్రూపు రూ.కోటి విరాళం అందించాయి. శ్రీనివాస్‌రాజు, కృష్ణమోహన్, సక్కు గ్రూప్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక భూముల ధరలు పెరిగాయని తెలిపారు. రాజధాని అమరావతిలోని కొలనుకొండలో హరేకృష్ణ గోకుల క్షేత్రాన్ని ఏపీ సీఎం చంద్రబాబు సందర్శించి పూజలు చేశారు. గర్భాలయంలో నిర్వహించిన అనంతశేష స్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేంకటేశ్వర ఆలయ నిర్మాణంలో భాగంగా ఇక్కడ అనంతశేష స్థాపన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు ఆలయ నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ పాల్గొన్నారు. అక్షయ పాత్ర అంతర్జాతీయ అధ్యక్షుడు మధుపండిత్, మంత్రులు నారాయణ, సవిత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు.

## జులై 19 నుంచి మహిళల ఆసియా కప్

భారత్ ఆసియా కప్ జట్టు:

హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధాన (వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్ (వికెట్ కీపర్), ఉమా చెత్రీ (వికెట్ కీపర్), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన , రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, సజన సజీవన్.

ట్రావెలింగ్ రిజర్వ్: శ్వేతా సెహ్రావత్, సైకా ఇషాక్, తనూజా కన్వర్, మేఘనా సింగ్.

## మాదక ద్రవ్యాల నిర్మూలకు కృషి చేయాలి

➢ మొదటి పేజీ తరువాయి



మాదిరిగా మోరల్ పోలీసింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నానని సిఎం చెప్పారు. మోరల్ పోలీసింగ్‌తో అన్ని రకాల సమస్యలను పరిష్కరించొచ్చు అని రేవంత్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. భవిష్యత్‌లో క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజాప్రతినిధి అనేది అత్యంత పవిత్రమైన బాధ్యత. సమస్యలకు భయపడి పారిపోవద్దు? నిలబడి సమస్యలపై పోరాడాలి. జీవితంలో ఫోకస్‌గా పనిచేయండి.. లక్ష్యాలను సాధిస్తారు. రోజుకు 16 గంటలు మీరు ఎంత ఫోకస్ గా పని చేస్తారో? అది మీ లక్ష్యాన్ని అంత చేరువ చేస్తుంది. మన జీవితం మన చేతుల్లోనే ఉంది? మన జీవితాన్ని ఎలా డిజైన్ చేసుకోవాలో మన చేతుల్లోనే ఉంటుంది. గొప్ప వ్యక్తులు ఎవరూ గొప్ప కుటుంబాల నుంచి రాలేదు. ఎవరూ ఎవరికంటే తక్కువ కాదు అని రేవంత్ పేర్కొన్నారు.

## ఆధునీకరణతో పూర్తి కావచ్చిన చర్లపల్లి రైల్వే స్టేషన్

➢ మొదటి పేజీ తరువాయి

సుమారు రూ.434 కోట్ల బడ్జెట్‌తో రూపుదిద్దుకున్న ఈ రైల్వేస్టేషన్ తెలంగాణలో నాలుగో అతిపెద్ద రైల్వేస్టేషన్ కాబోతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 98 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. 9 ఎ÷-లాట్‌ఫామ్‌లు కలిగిన ఈ స్టేషన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గుతుందని పేర్కొన్నారు. సుదూర ప్రాంత రైళ్లు, ఎంఎంటీస్ రైళ్ల మధ్య మారడానికి ఈ స్టేషన్ వీలు కల్పిస్తుందన్నారు. మరోవైపు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నవేళ.. ఈ రైల్వే స్టేషన్‌ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నగరంలో మరో భారీ మోసం

➢ మొదటి పేజీ తరువాయి

పరిస్థితులు చేయిదాటి పోవటంతో.. రాత్రికి రాత్రి బోర్డు తిప్పేసింది జూబ్లీహిల్స్ లోని జాగృతి కన్‌స్టలెన్సీ. మొత్తం 12 వందల మంది నుంచి 24 కోట్ల రూపాయలను జాగృతి కన్‌స్టలెన్సీ డైరెక్టర్ జగదీశ్ వసూలు చేసినట్లు చెబుతున్నారు బాధిత నిరుద్యోగులు. ఇప్పుడు ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లిపోయారని.. కంపెనీ మోసం చేసిందంటూ పోలీస్ కంప్లయింట్ ఇచ్చారు. కొన్నాళ్ల క్రితం హైదరాబాద్‌లో జాగృతి కన్‌స్టలెన్సీ పేరుతో ఒక ప్రైవేట్ కంపెనీ వెలిసింది. ఈ సంస్థకు ఆకుల జగదీశ్ అనే వ్యక్తి డైరెక్టర్. తమకు రూ.2 లక్షలు చెల్లిస్తే చాలు.. తామే ట్రైనింగ్ ఇప్పించి, మంచి జీతాలు ఇచ్చే సంస్థల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆ కంపెనీ నమ్మించింది. ఆ ఆఫీస్ చూడ్డానికి ఎంతో అట్రాక్టివ్‌గా ఉండటం, కొందరు ఉద్యోగులు కూడా ఉండటం చూసి.. నిరుద్యోగులు ఎగబడ్డారు. వాళ్లు చెప్పినట్లేగానే రూ.2 లక్షలు ఇచ్చారు. ఇలా మొత్తం 1200 మంది నుంచి రూ.2 లక్షలు చొప్పున.. రూ. 24 కోట్ల వరకూ వసూలు చేసింది. అయితే.. రోజులు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోవడం, ఆ సంస్థలో పని చేసే ఉద్యోగులగూ జీతాలు ఇవ్వకపోవడంతో.. అందరూ ప్రశ్నించడం మొదలుపెట్టారు.ఇప్పుడు ఆ కంపెనీ బోర్డు తిప్పేసింది. అందులో పని చేసే ఉద్యోగులతో పాటు డబ్బులిచ్చిన నిరుద్యోగులు ఆ కంపెనీ వద్దకు వెళ్ల చూడగా.. దానికి తాళాలు వేసి ఉన్నాయి. దీంతో తాము మోసపోయా మని గ్రహించి.. బాధితులు లబోదిబోమంటూ రోదిస్తున్నారు. పోలీసులను ఆశ్రయించి, తమకు న్యాయం చేయాలని కోరారు. దీంతో.. ఈ వ్యవహారంపై అధికారులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న జాగృతి కన్‌స్టలెంట్ డైరెక్టర్ జగదీశ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఇదే సమయంలో.. ఇలాంటి మోసపూరిత సంస్థల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుడ్డిగా డబ్బులు ఇవ్వొద్దని సూచిస్తున్నారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి



తుర్కపల్లి, జులై 13(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామపంచాయతీ కార్మికులదారిని రెగ్యులర్ చేయాలని అలాగే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి వినతి పత్రం అందించారు గ్రామ పంచాయితీ కార్మికులు. 51వ జీవో ను ఎంపీడబ్ల్యూ మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలనీ, కారోబార్ లకు స్పెషల్ స్టేటస్ కేటాయించాలని,పిఎఫ్,ఈఎస్ఐ వర్తించేలా గ్రామపంచాయతీ ఉద్యోగుల జీతాలు ట్రెజరీ నుండి నేరుగా ఇవ్వాలి.ఉద్యోగభద్రత కల్పించాలని వేతనాలపెంపు మొదలైనటువంటి డిమాండ్లపై వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు పల్లెపాటి బాల నరసింహ, ఉపాధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ప్రచారకార్యదర్శి శేఖర్,సహాయంకార్యదర్శి మల్లేష్,కోశాధికారి కృష్ణ,కార్యవర్గ సభ్యులు గణేష్,శంకర్,పద్మ,బుజ్జి,ఆనందం,సక్రో,సుశీల, కర్ణాకర్,లక్ష్మీ,పుష్ప,రాజేశ్వరి,సత్తమ్మ, బిక్షపతి, సురేష్,మల్లేష్,పాచ్య, పరశు రాం,నాగేష్,కిష్టయ్య,లావణ్య, అనిత, వెంకులు,ఎల్లమ్మ, భాగ్య,అమృత, లక్ష్మి, నర్సింహులు,ఎల్లమ్మ,చంద్రమ్మ, భవానేశ్వరి, ప్రశాంతి, మహేష్, రాజు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపాక మహిళల చేనేత వస్త్ర ప్రదర్శనను సందర్శించిన చేనేత మంత్రి



సంస్థాన్ నారాయణపురం జులై 13 తెలంగాణ (నిజంచెపుతాం):తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షులు శ్రీమతి గుంటక రూప ఆధ్వర్యంలో నారాయణగూడ లోని పద్మశాలి భవనంలో చేనేత వస్త్ర ప్రదర్శన నిర్వహించడం జరుగుచున్నది.గత 18 నెలల నుండి సర్పంచ్ గా ఉన్న సామల భాస్కర్ పుట్టపాకలో మహిళలను వ్యాపారంలో ఉత్తేజం చేయుటకు ఫిక్కి వారి సహకారంతో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ ను ఏర్పాటుచేసి, వ్యాపారంలో డిజిటల్ శిక్షణను నిర్వహించి,ఎగ్జిబిషన్ల ద్వారా అమ్మకాలను చేయిస్తున్నారు. ఈయొక్క ప్రదర్శనలో పుట్టపాక మాజీ సర్పంచ్ యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు సామల భాస్కర్ గారి ఆధ్వర్యంలో పుట్టపాక ఉమెన్స్ హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్ట్స్ వారి వస్త్ర ప్రదర్శనను చేనేత మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సందర్శించారు.చేనేత మంత్రి గారితో సామల భాస్కర్ గారు మాట్లాడుతూ,చేనేత కళాకారులు ఉత్పత్తి చేసిన వస్త్రములు అమ్మకం లేక ఎన్నో ఇబ్బందులకు గురవుచున్నారని,మార్కెటింగ్ చేయుట కొరకు చేనేత వస్త్రాల అమ్మకం కొరకు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయమని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంతక రూప గారికి విషయము తెలియజేసినందున, వారు వెంటనే స్పందించి,తేది.12, 13,14 మూడు రోజులు నారాయణగూడ లోని పద్మశాలి భవనంలో వస్త్ర ప్రదర్శనకు శ్రీకారం చుట్టినారు. ఈ కార్యక్రమానికి జాతీయ పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కందగట్ల స్వామి,ఎమ్మెల్సీ రమణ, కార్పొరేషన్ చైర్మన్ అనిల్,రాష్ట్ర తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీ కమర్తపు మురళి గారు, గడ్డం జగన్నాథం,మాజీ జెడ్పిటిసి బొల్ల శివశంకర్ ముఖ్య అతిథులుగా విచ్చేసినారు, వీరితోపాటు కందగట్ల బిక్షపతి,గజం భగవాన్,తెలంగాణ ప్రాంత పద్మశాలి మహిళా సంఘం ఉపాధ్యక్షులు శ్రీమతి సామల విజయలక్ష్మికార్యవర్గ సభ్యులు,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా విభాగం పద్మశాలి సంఘం అధ్యక్షులు శ్రీమతి గజం పుష్పలత, పానుగంటి పద్మ, పానుగంటి వెంకట్రావు,సామల హర్షిత్ తో పాటు రాష్ట్రం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చి స్టాళ్లను ఏర్పాటు చేసి పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ గ్రామ,మున్సిపల్ మరియు అనుబంధ సంస్థల కమిటీలకు నియామక పత్రాలు అందజేత



నియామక పత్రాలు అందజేసిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి

చౌటుప్పల్,జులై13 (నిజంచెపుతాం):

చౌటుప్పల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం రోజున చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల కార్యవర్గాలు, చౌటుప్పల మున్సిపల్ కమిటీ మరియు అనుబంధ సంస్థల అధ్యక్షులు, మండల కమిటీలకు ఎన్నికైన అభ్యర్థులకు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మరియు చౌటుప్పల్ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఎన్నికైన అధ్యక్షులకు మరియు కార్యవర్గాలకు భువనగిరి పార్లమెంటు అధ్యక్షులు కుందార కృష్ణ చారి ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారా శిక్షణ తీసుకున్న ఎంతో మంది వ్యక్తులు అన్ని వర్గాల నాయకులు ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా,రాష్ట్ర మంత్రులుగా,కేంద్ర మంత్రులుగా చేసినటువంటి ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాపోలు నరసింహ, మండల శాఖ ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, ఎడ్ల రామిరెడ్డి, చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, కార్యదర్శి సిలివెరు రాజు,మండల టిడిపి అధికార ప్రతినిధి పాశం రఘుపతి, మండల కర్యనిర్వాహక కార్యదర్శి తడక కోటేశ్వర్,ప్రచార కార్యదర్శి గోకినేని కృష్ణ తేజ,మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి, మండల గీతాసెల్ అధ్యక్షులు కంచర్ల మారయ్య,మహిళా మండల అధ్యక్షురాలు ఢిల్లీ కళమ్మ,గుమ్మడి అంజి రెడ్డి,యాట వెంకటేశం,బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, గంగాపురం వెంకటేష్, బండారు శంకరయ్య,చెరుకు అశోక్,మున్సిపల్ యువత అధ్యక్షులు బోదుల గణేష్,అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వం చటుకున్న యేర్రగుంట స్వామి నేత.



తుర్కపల్లి,జులై 13(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం,ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన రాపోతుల మధు యాదవ్ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి మధు యాదవ్ కుమారునికి ఒక సంవత్సరానికి సరిపడే స్కూల్ ఫీజు, బుక్స్ కు మరియు వ్యాన్ ఫీజు కు సరిపడా ఆర్థిక సహాయని అందించి మానవత్వం చాట్టుకునాడు యొర్రగుంట స్వామి నేత.ఈ కార్యక్రమంలో కట్టెల.రాజు యాదవ్,నాగాయపల్లి.సోమరాజు,కట్టెల సురేష్ యాదవ్,మాధ బాల మల్లేష్ యాదవ్,పొలబోయిన పాండు యాదవ్,జిట్టా కిషన్ యాదవ్,నాగరాజు, యాదవ్,బీమలింగం తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి కూలీలకు పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలి



ఆలేరు జులై 13 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని గుండ్ల గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తూ ఉపాధి కూలీలకు ఎంపీ ఎలక్షన్ల తర్వాత నుండి ఉపాధి పని చేస్తున్న కూలీలకు పెండింగ్ బిల్లులు ఇంతవరకు రాలేదని పని చేసే ప్రదేశానికి వెళ్లిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ గతంలో రెండు మూడు నెలల నుండి ఉపాధి పనులకు పని చేస్తున్న కూలీలకు డబ్బులు రావడం లేదని కేంద్ర ప్రభుత్వం మరల అధికారంలో కూర్చున్న తర్వాత ఇంతవరకు ఉపాధి బిల్లులను విడుదల చేయడం లేదని అంతకు ముందు నుండి ఎలక్షన్ల నుండి ఇంతవరకు డబ్బులు రావడం లేదు ఈ ప్రభుత్వం వెంటనే ఉపాధి కూలీల బడ్జెట్ వెంటనే వేయాలని పని ప్రదేశంలో మంచినీరు,టెంట్, ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్టు మరియు గడ్డపారలకు బిజెపి ప్రభుత్వం వచ్చాక డబ్బులు కూడా అకౌంట్ లో పడటం లేదనీ వెంటనే అధికారులు దీని డబ్బులు వచ్చే విధంగా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసి డబ్బులు ఇప్పించవలసిందిగా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,కేతావత్ లక్ష్మి,బండ శ్రీనివాస్,మిట్ట బిక్షపతి,చిక్కిల నాగులు,జూకంటి విజయలక్ష్మి,చెక్కిళ్ల గౌరమ్మ,మిట్ట లలితమ్మ,అంజమ్మ,చిక్కిళ్ళ రాని,కేతావత్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు...



రాజాపేట,జూలై13( నిజంచెపుతాం)

బీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుకలు జోరుగా కొనసాగుతున్నాయి.పార్టీని వీడిన వారి సంఖ్య పెరుగుతుండడంతో బీఆర్ఎస్ పార్టీకి తలనొప్పిగామారిందని.పార్టీ మారుతున్న వారి వివరాలు ముందు తెలిసినా వారిని అదుపు చేయడంలో బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం విఫలం కావడంతో కాంగ్రెస్ లో చేరికల సంఖ్య పెరుగుతున్నట్టు తెలుస్తోంది.తాజాగా రాజాపేట మండలం పరిధి నుండి వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్,మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి,బిల్లా శీను,రేగు సిద్ధులు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కాంగ్రెస్ లో చేరారు.వీరందరికీ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కొత్త పాత అనే తేడా లేకుండా పనిచేయాలని,కష్టపడ్డ కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, నమిలే మహేందర్ గౌడ్,ఇంజ నరేష్,ఇంజ మహేష్, బల్ల యాదేశ్,కల్లెం పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎం ఈ ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ ఇంజ మహేష్ ను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల



రాజాపేట,జూలై13(నిజంచెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా,ఎం ఈ ఎఫ్ ఇన్చార్జిగా ఎన్నికైన,ఇంజ మహేష్ మాదిగను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షులు నమిలా మహేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంజ నరేష్, గొల్లపల్లి రాంరెడ్డి, కోయ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి నూతన కార్యవర్గం ఎన్నికకు పద్మశాలిలు రావాలని కరపత్రాల పంపిణీ



ఆలేరు జులై 13 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రం లోని స్థానిక కమలమ్మ జనార్ధన్ గార్డెన్స్ లో బుధవారం నాడు పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరుగుతుందని ఈ ఎన్నికకు పద్మశాలి కుల బంధువులు రావాలని కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి నరసింహులు,రాపోలు ప్రకాష్,కొర్రీ కసత్యనాయణ, బింగి రామకిష్టా,మెరుగు శ్రీధర్,సుధాకర్,బేతి వీఠల్,బేతి లక్ష్మన్ తదితరులు పాల్గోన్నారు.

## నరసింహుడీ సేవలో మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్ కె జోషి



యాదగిరిగుట్ట,జూలై13 (నిజం చెపుతాం)యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని తెలంగాణ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శైలేంద్ర కుమార్ జోషి కుటుంబ సమేతంగా, మంచిర్యాల జిల్లా ఎస్పీ భాస్కర్, సరస్వతి ఉపసకులు దైవాజ్ఞ శర్మ వేర్వేరుగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ అధికారులు ఆలయం మర్యాదలతో స్వాగతం పలికి ప్రధాన ఆలయంలో స్వయంభు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అద్దాల మండపంలో వేద ఆశీర్వచనం నిర్వహించగా దేవస్థాన ఈవో భాస్కరరావు స్వామివారి శేషవస్త్రం అభిషేక లడ్డు ప్రసాదం అందజేశారు.

## నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం



దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.బి

చింతపల్లి జూలై 13 (నిజం చెపుతాం)

చింతపల్లి మండల కేంద్రంలో ప్రెస్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, ప్రెస్ క్లబ్ ని ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్. అనంతరం ప్రెస్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు పల్లె రవి కుమార్,మండల మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ రెడ్డి,వైస్ ఎంపీపీ యాది గౌడ్, పి ఏ సి ఎస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ జడ్పీటీసీ హరి నాయక్,సదానంద్,శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రెస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



మైనర్లకు బండ్లు ఇచ్చి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు శిక్ష వేయాలి

ఆలేరు జులై 13 (నిజం చెపుతాం)

వాహనాలు నడిపే మైనర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల కమీషన్ జిల్లా ప్రదాన కార్యదర్శి పటేల్ వంశీ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వి చక్ర వాహనాలపై ముగ్గురు ముగ్గురు వెళ్లిన సంబధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనీ,అలాగే ఎలాంటి సిసి కెమెరాలు పని చేయకపోవడంతో ట్రాఫిక్ నిబంధనలు అమలు కావడం లేదన్నారు.జాతీయ రహదారి పై ఎలాంటి పర్యవేక్షణ లేనందున వాహనదారులు ఇష్టారాజ్యంగా వెళ్లడం జరుగుతుందని,వారికి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకుండా ఎదుటి వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వాహనాలు నడిపే క్రమంలో ప్రతి ఒక్కరూ నిదానంగా వెళ్లకుండా నిర్లక్ష్యంగా దూసుకెళ్లడాన్ని ఖండించారు.పోలీసులు,ట్రాఫిక్ వారంతా నిరంతరం రహదారులపై పర్యవేక్షణ చేసి నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు,జైలు శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మైనర్లకు వాహనాలు ఇస్తూ ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు జైలు శిక్ష,జరిమానా విధించాలనీ కోరారు.

## పాత పాఠశాల భవనాలు పరిశీలించాలి, వాటి స్థానంలో కొత్తవి నిర్మించాలి



కోదాడ జూలై 13( నిజం చెపుతాం )

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల భవనాలు శిథిలావస్థకు చేరిన వాటిని గుర్తించి, పరిశీలించి, తక్షణము వాటి స్థానంలో కొత్తవి నిర్మించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఉదాహరణ- ఉత్తర మధ్య నైజీరియాలో పాఠశాల భవనం కూలి దాదాపు 22 మంది చనిపోగా మిగిలిన 100 మంది పైగా కూలిన పాఠశాల శిధిలాల క్రింద కొట్టుమిట్టాడుతున్నారన్న వార్త కలవర పరుస్తుంది.మన రాష్ట్రంలో వర్షాలు మొదలై నాని నాని ఉన్న భవనాలను, శిధిలాస్తు చేరిన పాఠశాలలను పట్టణ ప్రాంతంలోని వాటిని విద్యాశాఖ వారు మరియు సంబందిత అధికారులు గుర్తించి తక్షణమే చర్యలను గైకొని చిన్నారి విద్యార్థుల భవిష్యత్తును ముందుగానే గుర్తించి కాపాడాలని సామాజిక ఉద్యమకారుడు సయ్యద్ బసురుద్దీన్ కోరుతున్నారు.

## దుర్గాపురం బైపాస్ నుండి బండపాలెం బ్రిడ్జి వరకు సర్వీస్ రోడ్డు నిర్మించాలి

కోదాడ రూరల్ జూలై 13( నిజం చెపుతాం )

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణ పరిదిలోని తమ్మర,బండపాలెం,అల్వాలపురం, అశోక్ నగర్,దుర్గాపురం గ్రామాల పరిధిలోని రైతులందరు బైపాస్ రోడ్డుకు అక్కడ పంట పండించుకునే రైతులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ రైతులు అయినప్పటికీ పొలాలకు మంచి రేటు వస్తుందని బైపాస్ రోడ్డుకి వారి పొలాలను తక్కువ రేట్ కి త్యాగం చేస్తే అదే రైతులు వారి పొలాలకు వెళ్లడానికి ఈరోజు సర్వీసులు రోడ్డు లేకపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని శుక్రవారం సాయంత్రం హైదరాబాదులో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి,బండి సంజయ్,ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి,ఎంపీ రఘునందన్ రావు లను వారి కార్యాలయంలో కోదాడ రైతులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దుర్గాపురం బైపాస్ నుండి ఖమ్మం రోడ్డు వరకు నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు మా యొక్క రైతుల పొలాలలో నుండి వెళ్లినది అదే రైతులకు ఈ రోజు సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా వారు పరిశీలిస్తామని చెబుతున్నారు కానీ ఫలితం శూన్యం అని అన్నారుమా గ్రామాల వద్ద జాతీయ రహదారికి సర్వీస్ రోడ్డు నిర్మాణము చేయకపోవడం వలన మా వ్యవసాయ భూములకు రాకపోకలు సాగించాలంటే కష్టముగా ఉన్నది.మా గ్రామాల వద్ద సర్వీస్ రోడ్డు ఏర్పాటుచేస్తే మా ఇళ్ళ నుంచి వ్యవసాయ భూముల వద్దకు రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది.సర్వీస్ రోడ్డు లేకపోవడం వలన మేము 5 నుంచి 6 కిలోమీటర్లు తిరిగిరావాల్సి వస్తుంది. కావున కేంద్ర మంత్రులు మా యొక్క వినతి పత్రాన్ని పరిశీలించి మాకు సర్వీస్ రోడ్డు వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పోతురాజు హరికృష్ణ,గొట్టేముక్కుల కోటి నారాయణ,వేముల దాసు,అలవాల నాగేశ్వరరావు, పోతురాజు కోటయ్య,పసుపులేటి గోవిందు,కంబాల అప్పారావు,సన్నె రామకృష్ణ,బిజెపి కోదాడ నియోజకవర్గం కన్వీనర్ కనగాల నారాయణ,నూనె సులోచన,ఎం వెంకటేష్ బాబు తదితర రైతులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో భారీగా గంజాయి పట్టివేత

మిర్యాలగూడ ప్రతినిధి జూలై 13 నిజం చెపుతాం:
నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు

నల్గొండ జిల్లా మిర్యాలగూడలో పోలీసులు భారీగా గంజాయి పట్టుకున్నారు. అక్రమ గంజాయి రవాణా చేస్తున్న నిందితుడిని అరెస్టు చేయడంతో పాటు రెండు కార్లు స్వాధీనం చేసుకున్నారు. శనివారం మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు.

మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్, ఎస్సై రవి వారి సిబ్బంది పట్టణంలో గాలింపు చర్యలలో ఉన్న క్రమంలో ఈ నెల 12 న మధ్యాహ్నం పట్టణ శివారు నందు అనుమానాస్పదంగా కనిపించిన రెండు వాహనాలు తనిఖీ చేశారు.వెహికిల్ నెం.1 %యూ%-08-0-0433 మహింద్రా బోలెరో వాహనం, 15-29-1-6434 మహిళ మెరాజో వాహనాలను తనిఖీ చేసి క్రమంలో అందులో ఉన్న దాదాపు నలుగురు వ్యక్తులు పోలీసు వారిని చూసి పారిపోగ ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. అట్టి వాహనాలలో సుమారు 35 లక్షల రూపాయల విలువగల 140.585 కిలోల గంజాయి పట్టుబడిందని తెలిపారు.గంజాయి అక్రమ రవాణా గురించి అదుపులోకి తీసుకున్న వ్యక్తి భూక్యా రాముని విచారించగా అతను చెప్పిన వివరాల ప్రకారం ఈరెండు వాహనాలు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలానికి చెందిన నూనవత్ జగన్, నూనావిత మంద్యా నాయక్ ల ఆదేశాల మేరకు ఒకటి




హైదరాబాద్ నుండి, మరొకటి సూర్యాపేట నుండి దేవరకొండ ప్రాంతంలో మద్దిమడుగు వెళ్ళే దారిలో నిర్జన ప్రదేశంలో గుర్తుతెలియని వ్యక్తులు సరఫరా చేసిన గంజాయిని రెండు వాహనాలలో లోడ్ చేసుకుని జగన్, మంచ నాయక్ ఆదేశాల మేరకు రవాణా చేస్తున్నట్లు తెలిపారు .ఇట్టి రవాణాలో సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలానికి చెందిన మరికొంత మంది ఉన్నట్లు తెలిపినాడు. పరారీలో ఉన్న నిందితుల గురించి మిర్యాలగూడ డి.ఎస్.పి ఆధ్వర్యంలో ముగ్గురు సిఐ లతో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తున్నారు. ఈ గంజాయి సప్లై చేసినది ఎవరు ఇది ఎటు రవాణా అవుతుంది అనే విషయమై పోలీసు వారు విదారణ చేస్తున్నారు. గంజాయి రవాణాలో పట్టుబడ్డ రాము పై మరియు ఇతర నిందితులపై గతంలో కేసులు ఉన్నాయని తెలిపారు

నిందితుల వివరాలు :

1 లూనావత్ జగన్, వయస్సు 32 సంఘాలు, బంజారాహిల్స్, పెన్ పహాడ్ మండలం, (పరారీలో ఉన్నాడు)

2. నూనావిత మంత్యా నాయక్, వయస్సు 45 సం//లు, జల్ మాల్ కుంట తండ, పెన్ పహాడ్ మండలం, (పరారీలో

3. ఆంగోతు నాగరాజు, వయస్సు 33 సం౦ఎలు, లాల్ సింగ్ తిండి, పెన్ పహాడ్ మండలం, (పరారీలో ఉన్నాడు)

4. బాణోతు సాయి, వయస్సు 28 సం//లు, జుబ్లీపుర, ఖమ్మం జిల్లా, (పరారీలో ఉన్నాడు).

5. భూక్యా రాము %ూ/ూ% రామోజీ, వయస్సు 35 సం!!లు, వృత్తి: ప్రైవేట్ ఎంప్లాయి, నివాసం: లాల్ సింగ్ తండ, పెస్ పహాడ్ మండలం (అరెస్ట్ చేయబడిన వ్యక్తి)

నిందితుడి నుండి స్వాదీన పర్చుకున్న పొత్తు వివరాలు :

1. 140.585 కిలోల గంజాయి (35 లక్షల విలువ గలది)

2. %యూ-08-ఇ-0433 3. యూ-29-ఖీ-6434

%అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేస్తే ఉపేక్షించేది లేదు : జిల్లా యస్.పి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించం, యువతి మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు. గంజాయి విక్షయాల గురించి గాని, సివించే వ్యక్తుల గురించి ఏ రూపంలోనైనా మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారి గురించి మీకు సమాచారం తెలిస్తే డయల్ 100 ద్వారా లేదా నేరుగా తెలియజేయవచ్చు అన్నారు. సమాచారం ఇచ్చేవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి మాదకద్రవ్యాల నివారణలో ప్రజలు, పోలీసు వారికి సహకరించి మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో అందరూ పాలుపంచుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కేసులో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుదాకర్, పోలియా ఇన్స్పెక్టర్ జనార్ధన్, హాలియా ఎస్సై సతీష్, మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ రవి మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## ఎమ్మెల్యే అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి... గుండ్లపల్లి వినయ్ గౌడ్



యాదగిరిగుట్ట,జులై 13 (నిజంచెపుతాం)
రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి మంత్రి పదవి ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ నాయకులు గుండ్లపల్లి వినయ్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సామాన్య రైతు కుటుంబంలో జన్మించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి కరోనా సమయంలో ఆలేరు నియోజకవర్గంలో ప్రతి కుటుంబానికి తనవంతుగా సహాయ సహకారాలు అందించి పేద ప్రజలను ఆదుకున్నాడాని,ఆలేరు నియోజకవర్గంలో తన సొంత నిధులతో ఉచితంగా అంబులెన్సులు ఏర్పాటు చేసి పేద ప్రజలకు భరోసా కల్పించాడని,అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి కల్పించినట్లయితే ఆలేరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. కార్యక్రమంలో గుల్లన శివకుమార్,బీమగాని సాయి, వడ్లకొండా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పై మంత్రి కోమటిరెడ్డి స్పందించాలి



అఖిల పక్ష కమిటీ డిమాండ్
ఆలేరు జులై 13 (నిజం చెపుతాం)
రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి యాదగిరిగుట్ట ఆలేరు బహిరంగ సభలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ను గెలిపించండనీ తాను అధికారంలోకి రాగానే ఆలేరును రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయిస్తామని ప్రకటించడం జరిగింది.అదేవిధంగా గతంలో టిఆర్ఎస్ పార్టీ ఆలేరు రెవెన్యూ డివిజన్ విషయంలో అధికార ప్రకటన చేసి ఆలేరు ప్రజలను మోసం చేయడం జరిగింది.అలాగే ఆలేరు అభివృద్ధి జరగాలంటే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అయితే తప్ప వేరే అవకాశం లేదు కావున కాంగ్రెస్ పార్టీ ఆలేరు ప్రజలకు హామీ ఇచ్చిన ప్రకారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే స్పందించి ఆలేరు రెవిన్యూ డివిజన్ గా ప్రభుత్వ ప్రకటన ఇప్పించి మాట నిలబెట్టుకోవాలని శనివారం నాడు జరిగిన సమావేశంలో అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కో కన్వీనర్లు రాచకొండ జనార్ధన్,చెక్కా వెంకటేష్,ఎండి.సలీం,చంద్రశేఖర్, కల్లపు అదవయ్య,కేమిడీ ఉప్పలయ్య,బాంబే రవి,సముద్రాల సత్యం,కామిటికారి అశోక్,ఐత వెంకటేష్,పంగ రవి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులను బిసి ఏ లోకి మార్చాలి



వలిగొండ జూలై 13(నిజం చెపుతాం)
తెలంగాణ రాష్ట్రంలో వున్న ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ యాదాద్రి జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాధ్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు కొల్పుల హరినాధ్ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి 20 తేదీ వరకు రెవెన్యూ అధికారికి వినతిపత్రం ఇవ్వాలని గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజులను బిసి డి నుండి బిసి ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని అన్నారు. చెరువులు కుంటలపై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ చట్టం చేయాలని, మత్స్యకారుల అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా 75 శాతం సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేయుటకు 1000 కోట్లు మంజూరు చేయాలని, అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజుకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బండి రవి ముదిరాజ్ అరూర్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ నిమ్మల గుట్ట ముదిరాజ్ సభ్యులు నిమ్మల రవి ముదిరాజ్, నిమ్మల బిక్షం ముదిరాజ్, నిమ్మల స్వామి ముదిరాజ్, వేల్పుల కిష్టయ్య ముదిరాజ్, సింగారం శ్రీను ముదిరాజ్, బొద్రబోయిన రాజేష్ ముదిరాజ్, సారగండ్ల మత్స్యగిరి ముదిరాజ్, నవీన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల కొట్టం స్థలానికి సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



మునుగోడు జులై 13 (నిజం చెబుతాం): చల్మెడ గ్రామంలో పీర్ల కొట్టం ముందు గ్రామస్తుల సౌకర్యార్థం ఖాళీ స్థలం కొనుగోలు కొరకు ఉత్సవకమిటీ సభ్యుల కోరిక మేరకు ఒక లక్ష(1, 00,000/-) రూపాయలు విరాళంగా అందజేసిన మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి ,ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ సభ్యులు బాతరాజు సత్తయ్య,బాతరాజు నర్సింహా,బాతరాజు శంకరయ్య,పగిళ్ల యాదయ్య,షేక్ జానీ,కొంక అంజయ్య,కొంక పెంటయ్య,కొంక కాశయ్య,కొంక నర్సింహా,కొంక చంద్రయ్య మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు...

## తీన్మార్ మల్లన్నను కలిసిన డాక్టర్ చీమ శ్రీనివాస్



వలిగొండ జూలై 13 (నిజం చెపుతాం)
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీ ప్రకారం 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి గౌరవించాలని ఉద్యమకారులు ఇప్పటికే అనేక మంది చనిపోయారని మరికొంతమంది ఆర్థికంగా నష్టపోయి ఉన్నారని ఉద్యమకారుల విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన తీన్మార్ మల్లన్న ఉద్యమకారుల విషయం ప్రభుత్వం దృష్టికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్తానని మాటిచ్చాడని ఆయన అన్నారు.

## మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రమాణస్వీకార మహోత్సవం



మిర్యాలగూడ ప్రతినిధి జులై 13(నిజం చెపుతాం).
ఈరోజు ఏఆర్సి గార్డెన్ మిర్యాలగూడ నందు రంగ రంగ వైభవంగా మిర్యాలగూడ డివిజన్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ప్రమాణస్వీకారం మహోత్సవం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి గారు హాజరయ్యారు ముందుగా గౌరవాధ్యక్షులుగా నూకల వేణుగోపాల్ రెడ్డి గారిని నల్గొండ జిల్లా ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీమన్నారాయణ ప్రమాణ స్వీకారం చేయించారు తరువాత అధ్యక్షులుగా గంధం నాగరాజు చక్రి ని ప్రమాణ స్వీకారం చేయించారు ప్రధాన కార్యదర్శిగా పందిరి లక్ష్మణ్ కోశాధికారిగా చెరుపల్లి నాగార్జున ఉపాధ్యక్షులు జలనీల రాజశేఖర్ సద్దాం కమిటీ మెంబర్స్ అందరూ ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ యూనియన్ కు భవన నిర్మాణానికి సహకరిస్తానని చెప్పారు యూనియన్ లో తీసుకునే నిర్ణయాలు కమిటీ మెంబర్స్ స్వతహాగా కాకుండా అందరూ ఫోటోగ్రాఫర్స్ ఆమోదయోగ్యంగా నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సీనియర్ ఫోటోగ్రాఫర్స్ డివిజన్ ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు

## వలిగొండలో ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి




**మాటూరి బాలరాజు**

వలిగొండ జులై 13 (నిజం చెపుతాం)
వలిగొండ మండలం 37 గ్రామపంచాయతీలతో జిల్లాలోని అతిపెద్ద మండలంగా ఉండడంతోపాటు విద్యుత్, వ్యవసాయ మోటర్లపై ఆధారపడి వ్యవసాయాన్ని కొనసాగిస్తున్న మండల రైతాంగానికి ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం మండల కేంద్రంలో అందుబాటులో లేక భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు రామన్నపేటకు ట్రాన్స్ఫార్మర్లను తీసుకెళ్లడానికి రైతాంగం తీవ్రంగా ఇబ్బందులు పడుతుందని వేలాది రూపాయల అదనపు భారాన్ని భరించాల్సి వస్తుందని వెంటనే వలిగొండలో స్థానిక సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్స్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అనేక సంవత్సరాల నుండి కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. గత ప్రభుత్వాలు ఏమాత్రం స్పందించలేదని ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే స్పందించి వలిగొండ మండల కేంద్రంలో గల సబ్స్టేషన్ యందు ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఈ ప్రాంత రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శివర్గ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి, కవిడే సురేష్, దుబ్బ లింగం, నాయకులు దొడ్డి భిక్షపతి, రాదారపు మల్లేశం, జక్కా రాఘవరెడ్డి, బండమీది సుందరయ్య, చేగూరి నర్సింహ, మాడుగుల వెంకటేశం, మందుల యాదయ్య, ఏటెల్లి నర్సింహ, మంగ పాండు, వేముల నాగరాజు, పోలేపల్లి స్వామి, బండమీది సత్తయ్య, జరుగుమల్ల శ్రీకాంత్, మైసోళ్ల నరేందర్, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై గాదరి కిషోర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఆగ్రహం**



తుంగతుర్తి ప్రతినిధి జులై 13 నిజం చెపుతాం

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం, దుర్మార్గం, అమానుషమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 14 ఆదివారం రోజున తిరుమలగిరిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా నాయకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, పుట్టినరోజు సందర్భంగా ప్రతి గ్రామము నుండి 30 మందికి పైగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గడచిన 10 సంవత్సరాల్లో తెలంగాణలో పూర్తిగా అవినీతి పర్వం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజవర్గంలో ఇసుక దండ భూకబ్జాలతో ప్రజలు కష్టాలు చవిచూసారని, దీనితో ఎన్నికల్లో గాదరి కిషోర్ ను ప్రజలు బొంద పెట్టిన, తన తీరు మారలేదని, కేవలం ముఖ్యమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు చేసి, కెసిఆర్ ను మెప్పు పొందడం కోసమని ఎద్దేవా చేశారు. మునుముందు అణిచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ పట్టణ శాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అన్నారం గ్రామ సర్పంచ్ మిట్ట గడుపుల అనుక్ అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు కుంచాల ప్రవీణ్ రెడ్డి సీనియర్ నాయకులు కటకం సూరయ్యే బత్తుల జలంధర్ బొంకూరి రమేష్ బొంకూరి రంజిత్ ,మరికంటి అశోక్ అబ్దుల్ బొంకూరి నాగయ్య మందుల ప్రభాకర్ తంతాలపల్లి మనోజ్ గుగులోత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ఎస్ కే వి ఆధ్వర్యంలో కెసిఆర్, గాదరి కిషోర్ చిత్రపటాలకు పాలాభిషేకం...



100 కార్మికులకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ ఆర్థిక సహకారంతో ఇన్సూరెన్స్ లభించడం పట్ల హర్షం.

తుంగతుర్తి ప్రతినిధి జులై 13 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా లో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ ఎమ్మెల్యే శ్రీ డా.గాదరి కిశోర్ కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం మరియు గాదరి కిశోర్ కుమార్ ఆర్థిక సహకారంతో మరో 100 మంది కార్మికులకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ మరియు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్ .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక సంక్షేమ ప్రదాత మాజీ శాసన సభ్యులు డా. గాదరి కిశోర్ కుమార్ నియోజకవర్గ కార్మిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అసంఘాటీతం ఉన్న కార్మికులను సంఘాటీతం చేసిన ఘనత అయనదే , నిర్మాణ రంగం నమ్ముకున్న వందలాది కార్మికులకు తన సొంత ఖర్చులతో లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్స్ అందజేయటం జరిగింది. అందులో భాగంగా నే వారు అందించిన లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ల ప్రతిఫలం నేడు లబ్ధిదారులకు 9లక్షల ఆర్థిక సహాయం అందింది.నాడు కిశోరన్న సంక్షేమనికి వేసిన బాట నేడు లబ్ధిదారులకు బాసట,అదే విధంగా రోడ్డు ప్రమాదం లో మరణించిన నలుగురు డ్రైవర్స్ కుటుంబాలకు అతి త్వరలో ఒక్కొక్కరికి 5లక్షలు చొప్పున 20 లక్షలు అందజేస్తమని అన్నారు,రోడ్డు ప్రమాదంలో మరణించిన మరో ముగ్గురు నిర్మాణ రంగ కార్మికులకు 18.9 లక్షల రూపాయలు అతి త్వరలో అందజేస్తామని అన్నారు.కార్మికులందరికి ఎల్లవేళలా కిశోర్ సహాయ సహకారాలు ఉంటాయని ఉన్నారు. అనంతరం పెండింగ్ ఉన్న లేబర్ ఇన్సూరెన్స్ కార్డ్స్ కిశోరన్న ఆర్థిక సహకారంతో ఈ రోజు కార్మికులకు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ మండల ఉపాధ్యక్షులు కూరపాటి సోమేశ్, గుగులోత్ ఈరు నాయక్, గుగులోతు రవి, రాజేష్, వెంకన్న కొండగడుపులజయమ్మ,ముత్తయ్య,రమణమ్మ, సుజాత అభినవ్ రామచంద్రు కార్మికులు పాల్గొన్నారు...

## గుంతల మయంగా రహదారి



పెన్ పహాడ్ జూలై 13 నిజం చెపుతాం:

పెన్ పహాడ్ మండల%శీ% చీదెళ్ళ- తంగెళ్ళగూడెం వెళ్లే రహదారి గుంతల మయంగా మారి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలుచోట్ల ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచి వాహనాలు దిగబడిపోయి రాత్రి వేళలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రయాణికులు వాహనదారులు కోరుతున్నారు...

# అటుకెక్కిన అధికారుల పాలన పడకేసిన పారిశుధ్యం

- గ్రామాలలో వీధి కుక్కల స్తైరవిహారం
- మోటార్ల వద్ద నీటి వృధా, తాగడానికి నీటి కరువు





గరిడేపల్లి జూలై 13( నిజం చెపుతాం)

అధికారుల పాలన ప్రారంభమైన నాటి నుండి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో అధికారుల పాలన అలసత్వాన్ని నిరూపిస్తుంది. ప్రధానంగా ప్రతి పల్లెలోనూ ఇంటింటికీ తాగునీరు అందించాల్సిన బోరు బావుల వద్ద పైపులైన్ల లీకేజీ తో అధిక నీరు వృధా అవుతుంది. ఊర్లో ఒక మూలకు నీరు ఉంటే ఒక మూలకు ఎండుడు అన్నట్టుగా అధికారుల పాలన వ్యవహారం ఉంది. నేటి వృధా విషయంలో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్న బోర్లలో బావులలో నీరు లేక ప్రజల అవస్థల పాలవుతున్న పట్టించుకునే నాధుడే లేడు. డ్రైనేజీ కాలువలలో దోమల నివారణ కొరకు బ్లీచింగ్ పౌడర్ వాడడం లేదు. దీని ఫలితంగా విష రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక వీధి కుక్కల విషయానికి వస్తే 1000 మంది జనాభా ఉన్న గ్రామంలో 500 కుక్కలు స్థిర విహారం చేస్తున్నాయి. వర్షాకాలం తొలకరి వర్షాలు పడే సమయంలో కుక్కలకు పిచ్చి లేసి ప్రజలపై పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి నీటి వృధాను అరికట్టి ప్రతి ఇంటికి తాగునీరు అందే విధంగా చర్యలు తీసుకొని, దోమల నివారణ చర్యలు తీసుకొని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకొని, వీధి కుక్కలను తరలించే ప్రయత్నం చేయవలసిందిగా ప్రజలు వేడుకుంటున్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలి



పెన్ పహాడ్ జూలై 13 నిజం చెపుతాం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

శనివారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.....గత ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ జయశంకర్ సార్ ను జాతి పెద్దగా ప్రకటించకపోవడం నిర్లక్ష్యం చేశారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ తాను విద్యార్థిగా ఉన్నప్పుడే తెలంగాణ సంపదని ఆంధ్ర సంపన్న వర్గాల ఎట్లా దోపిడీ చేస్తున్నాయో తెలంగాణను ఆంధ్ర వలస పాలన కింద ఉంచుకొని తెలంగాణకు ఎట్లా అన్యాయం చేశారు తెలంగాణ భాష సంస్కృతి పట్ల ఎంత వివక్షతకు గురి చేశారు అర్థం చేసుకొని ఆంధ్ర వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటాల్లో 69 నుండి నిన్న జరిగిన పోరాటాల కొరకు నిరంతరం పోరాడాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రజల్ని తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం చేసిన ఘనమైన చరిత్ర ప్రొఫెసర్ జయశంకర్.

కాబట్టి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ప్రొఫెసర్ జయశంకర్ సార్ ను తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామని

తెలంగాణ అంటే జయశంకర్ సార్ జై శంకర్ సార్ అంటే తెలంగాణ అని ఉపాధ్యాయుని నుంచి ఉద్యమ కారణంగా తెలంగాణ కోసం నీళ్లు నిధులు నియామకాలు కావాలని ఆనాడే ఉద్యమానికి నాంది పలికి, తెలంగాణ కోసమే జీవించిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ని తెలంగాణ జాతిపితగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య 12వ వర్ధంతి



నేరేడు చర్ల 13 (నిజం చెపుతాం న్యూస్) :

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ మొగిలిచర్ల రంగయ్య 12 వర్ధంతిని శనివారం నేరేడుచర్ల ఆరిబండి భవన్ సిపిఎం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల కేంద్రంలో ట్రాక్టర్ మెకానిక్ గా తన జీవితాన్ని ప్రారంభించిన కామ్రేడ్ రంగయ్య నేరేడుచర్ల కేంద్రంలో సిపిఎం ప్రజాసంఘాల బలోపేతం కొరకు కృషి చేశారు. సిఐటియు రంగంలో, వృత్తి సంఘాలలో, రైతు సంఘంలో పనిచేస్తూ సిపిఎం పార్టీ సభ్యునిగా, టౌన్ కమిటీ సభ్యుడిగా, నేరేడుచర్ల సిపిఎం శాఖ కార్యదర్శిగా పనిచేశారని ఆయన అన్నారు. అనారోగ్యంతో మరణించి నేటికి 12 సంవత్సరాలు పూర్తయిన ఆయన ఆశయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్, కుంకు తిరుపతయ్య, ఆనిగంటి మీనయ్య నీల రామ్మూర్తి, ఎడ్ల సైదులు సట్టు. శ్రీను, ఎస్కే బనిగి, సతీష్, శీను పాల్గొన్నారు.

# వీధి కుక్కలను తరలించండి ప్రజలపై ఎగబడి కరుస్తున్నాయి



గ్రామాలలో వీధి కుక్కల స్తైరవిహారం

పెన్ పహాడ్ జూలై 13( నిజం చెపుతాం)

వీధి కుక్కలను గ్రామాలలో నుండి తరలించాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు ప్రధానంగా గ్రామాలలో పగులు రాత్రి తేడా లేకుండా వీధి కుక్కలు మండలంలో గ్రామాలలో ప్రజలపై ఎగబడి కరుస్తున్నాయి వీటిని గ్రామంలో లేకుండా అధికారులు తరలించాలని ప్రజలు కోరుతున్నారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా వీధులలో హైడ్రోక్లోరేడ్ పిచికారి చేయాలని దోమల నివారణకు పలు రకాల మందులు పిచికారి చేయాలని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.ఇక వీధి కుక్కల విషయానికి వస్తే 1000 మంది జనాభా ఉన్న గ్రామంలో 500 కుక్కలు స్థిర విహారం చేస్తున్నాయి. వర్షాకాలం తొలకరి వర్షాలు పడే సమయంలో కుక్కలకు పిచ్చి లేసి ప్రజలపై ఎగబడి కరిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకొని, దోమల నివారణ చర్యలు తీసుకొని, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకొని, వీధి కుక్కలను తరలించే ప్రయత్నం చేయవలసిందిగా పలు గ్రామాల ప్రజలు అధికారులను వేడుకుంటున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నా సమస్యలను పరిష్కరించాలి

**వాస పల్లయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్.**



నేరేడు చర్ల 13(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ లోనీ ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలనీ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాస పళ్లయ్యా డిమాండ్ చేశారు. ఈ రోజు నేరేడుచర్ల పట్టణంలోని ఉత్తమ్ పద్మావతి నగర్ పార్టి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కన్వీనర్ వాస పళ్ళయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొంత కాలంగా సరిపోను సిబ్బంది లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ అన్నారు. వర్షాలు వస్తున్నందున మలేరియా, టైఫాడు, డెంగ్యూ వంటి జ్వరాలు వస్తున్నందున, ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున సిబ్బందినీ పెంచి,సంబంధించిన మందులను ఆసుపత్రిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా అన్ని గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించి, వ్యాధులపై అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. లేని యెడల మా పార్టి అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సత్తెమ్మ మాలాంబి పావని లక్ష్మి రమణ చెన్నమ్మ ఫాతిమా మాలాంబి జాన్వి రంగయ్య లక్ష్మయ్య జాని వేగం శైలబి తదితరులు పాల్గొన్నారు.

## ఊలపల్లి హైస్కూల్ లో స్టూడెంట్స్ కిట్స్ పంపిణి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)జూలై 13.. నిజం చెపుతాం న్యూస్..

బిక్కవోలు మండలం ఊలపల్లిశ్రీ ముల్లంగి బులి వీరన్న జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 220 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండారు రమ్య రామకృష్ణ, వైస్ ఎంపీపీ పెంకే మంగాయమ్మ,గ్రామ ప్రముఖులు తొండాపు సురేష్ కుమార్ రెడ్డి,అశోక్ చౌదరి తోపాటు మహేష్ ,శేఖర్,మూర్తి ,అక్కు నాయుడు, చిన్నబాబు, జనసేననేతలు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్న మీసాల ప్రణయ్

జ్యోతి నగర్ జులై 13 పెద్దపల్లి జిల్లా నిజం చెపుతాం న్యూస్..

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి న్యూ మారేడుపాక ప్రాంతానికి చెందిన మీసాల ప్రణయ్ ఇన్ స్పైరింగ్ సైకాలజిస్ట్ అవార్డ్ అందుకున్నారు. తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన అవార్డ్స్ ఫంక్షన్ లో మాజీ కేంద్ర మంత్రి డా. ఎస్ వేణుగోపాలచారి, మాజీ మంత్రి, జాతీయ మహిళా కమీషన్ మాజీ సలహాదారు, డా. త్రిపురాన వెంకటరత్నం, ప్రముఖ సినీ నటులు కేవి ప్రదీప్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. మోతుకూరి రాంచందర్ చేతులమీదుగా అవార్డు అందుకొన్నారు.

## కడియం లో జె సి దినేష్ కుమార్ పరిశీలనలు



రాజమహేంద్రవరం రూరల్: జూలై 13 (నిజం చెపుతాం న్యూస్) కడియం.....

ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు జిల్లాలో వాటర్ ట్యాంక్ లు శుభ్రం కార్యక్రమం శనివారం చేపట్టారు..దీనిలో భాగంగా జేసీ, దినేష్ కుమార్ కడియం లో పలు వాటర్ ట్యాంకులను ఆకస్మికంగా పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎప్పటికపుడు ట్యాంకులను పరిపూర్ణముగా శుభ్రం చేసి ఆరబెట్టి తగిన చర్యలు తీసుకుని నీటిని పంపించేలా చూడాలని ఆదేశించారు.. వర్షాకాలం కావడం వల్ల త్రాగునీటి లో ఎలాంటి సమస్యలు లేకుండా స్థానిక అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు..వ్యాధులు త్వరగా ప్రబలే ఈ రోజుల్లో త్రాగునీరు కలుషితమైతే ప్రజలు ఇబ్బంది పడతారన్నారు..అలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకునేలా ప్రణాళికలు అందించామని, ఆయా గ్రామాల ప్రజలు కూడా వీటిని పర్యవేక్షిస్తూ భాగస్వాములు కావాలని జేసీ కోరారు.. అలాగే పలువురు గ్రామస్తులను జేసీ వాటర్ ట్యాంకులు పరిశుభ్రత, స్వచ్ఛమైన నీటిని అందించడానికి పంచాయతీ అధికారులు తీసుకుంటున్న చర్యలను ఆరా తీశారు.. మండల అధికారులతో పాటు ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్సులు, సిబ్బంది అప్రమత్తంగా వుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు..ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ ఎం.నాగలత, ఎస్ఈ బాలశంకర్, డీఈ శ్రీనివాస రావు, పంచాయతీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కడియంశ్రీ సత్యదేవా నర్సరీని సందర్శించిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్



తూర్పుగోదావరి జిల్లా: జూలై 13(నిజం చెపుతాం న్యూస్) కడియం మండలం కడియపులంక శ్రీ సత్యదేవ నర్సరీని గురువారం కరీంనగర్ నియోజకవర్గం భారత్ రాష్ట్ర సమితి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సందర్శించారు.

కడియం సర్ ఆర్థర్ కాటన్ నర్సరిమేన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా చంటియ్య ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కడియం నర్సరీ లు దేశ విదేశీ ఉద్యానవన సంపద ఒకేచోట నిక్షిప్తమైన ఏకైక ప్రదేశం కడియం ప్రాంతం అన్నారు.

దేశ విదేశీ మొక్కలతో సత్యదేవ నర్సరీ కనువిందు చేస్తుందని పేర్కొన్నారు.

ఈ నర్సరీలో ఉత్పత్తి అయ్యే కొన్ని రకాల మొక్కల వివరాలను శ్రీ సత్య దేవా నర్సరీ అధినేత డాక్టర్.పుల్లా చంటియ్య, మేనేజింగ్ డైరెక్టర్ పుల్లా పెద్ద సత్యనారాయణని అడిగి తెలుసుకొని కొనుగోలు చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్.సుబ్బరాజు, ఆర్.గోపిక్రిష్ణ ,గాద వీరన్న ,మెర్ల కృష్ణ, పాల్గొన్నారు.శ్రీ సత్యదేవ నర్సరీ యాజమాన్యం ఆతిథ్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మునుగుతున్న వేమగిరి తోట వీధులు



రాజమహేంద్రవరం రూరల్: జూలై 13(నిజం చెపుతాం న్యూస్ కడియం)

శుక్ర,శని వారం ఉదయం నుండి కురుస్తున్న వర్షానికి కడియం మండలం వేమగిరితోట ప్రాంతంలోని పలు వీధులు జలమయమై నదీ ప్రవాహాన్ని తలపిస్తున్నాయి.ఆ కాలనీవాసులు వీధుల్లో అడుగు పెట్టేందుకు అవకాశం లేకపోవడంతో తెలుగుదేశం కార్యకర్త యనమదల రాజు వింత నిరసనకు దిగాడు. అధికారులు డ్రైనేజీలను శుభ్రపరచకపోవడంతో చిన్నపాటి వర్షం వస్తే నీరు వెళ్లే మార్గం లేక కాలనీ అంతా రోగాల బారిన పడుతున్నామని, వర్షానికి కాలనీ జలమయం అయ్యిందని అధికారుల నిర్లక్ష్యం వలనే ఈ పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మోకాళ్ళ లోతు వర్షపు నీటిలో అధికారులకు పొర్లి దండాలు పెడుతూ వింతనిరసన వ్యక్తం చేశారు. వర్షపు నీరును మహిళలు స్వచ్ఛందంగా తొలగించుకుంటున్నారు. సాధారణ రోజుల్లో కూడా ఈ ప్రాంతంలో డ్రైన్లు పూడుకుపోయి, వాడకం నీరుకూడా రోడ్లు వెంబడి పొంగి పొర్లు తుందని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బీసీ కాలనీలపై అధికారులకు ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పరిస్థితి ఇలాగే ఉంటే వేమగిరి సెంటర్లో ఆందోళన చేపట్టనున్నట్లు హెచ్చరించారు.

# ముంపు నుంచి జాతీయ రహదారికి తాత్కాలిక విముక్తి

రాజమహేంద్రవరం రూరల్ : జూలై 13 (నిజం చెపుతాం న్యూస్ కడియం, )చిన్నపాటి వర్షానికే ముంపు బారిన పడుతున్న తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం బుర్రిలంక 216వ నెంబర్ జాతీయ రహదారికి తాత్కాలిక విముక్తి లభించింది. శుక్రవారం నాటి వర్షానికి ఆ జాతీయ రహదారి ఏ విధంగా మునిగిపోయి ప్రమాదంగా మారిందో మీడియా, సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. కేవలం 30 నిమిషాలలో నేషనల్ హైవే నిర్వహణా అధికారులు స్పందించారు. వారి ఆదేశాలు మేరకు జెసిబిలతో తాత్కాలికంగా డ్రైనేజీ తవ్వి నీటిని మళ్ళించారు. ప్రస్తుతం అక్కడ వర్షం వచ్చినా రోడ్డు ముంపుబారిన పడకుండా నీరు కాలువలోకి వెళుతుంది.







# నేడు కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య 49వ వర్ధంతి సభ





వినుకొండ జూలై 13 (నిజం చెపుతాం) ఈనెల 14వ తారీకు ఉదయం 10 గంటలకు వినుకొండ లోని సిపిఐ ఆఫీసులో పులుపుల వెంకట శివయ్య 49వ వర్ధంతి సభ జరుగుతుందని దీనికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ హాజరవుతున్నారని సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు వినుకొండ ప్రాంతంలో గ్రామ సర్పంచిగా ఎమ్మెల్యేగా ప్రజల మనిషిగా ప్రజల హృదయాలలో జీవించిన ప్రజా నాయకుడు పలనాడు వెళ్ళలేని మాగాని రా అంటూ ప్రజల గొంతు కను అక్షరీకరించిన అభ్యుదయ రచయిత కామ్రేడ్ పులుపుల వెంకట శివయ్య 49వ వర్ధంతి 14 తారీకు ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక సీపీఐ ఆఫీసులో జరుగుతుందని, ఈ వర్ధంతి సభకు సిపిఐ పార్టీ నాయకులు, శాఖ సభ్యులు, సీపీఐ పార్టీ సానుభూతిపరులు, అభిమానులు పాల్గొని శివయ్య వర్ధంతి సభను జయప్రదం చేయాలని బూదాల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పని తీరు బాగుంది మున్సిపల్ కమిషనర్ కు ఎమ్మెల్యే అభినందనలు

**ఏర్పాట్లు బాగున్నాయి త్వరగా పూర్తి చేయండి**

**కుల మతాలకతీతంగా జరిగే తొలి ఏకాదశి**

**తిరునాళ్ల పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు**



వినుకొండ రూరల్ జూలై 13 (నిజం చెపుతాం) ఈనెల 17వ తేదీన వినుకొండ కొండపై వెంచేసిన శ్రీ రామలింగేశ్వర స్వామి తొలి ఏకాదశి పండుగను పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం అధికారులు ఏర్పాట్లను చేస్తున్నారు. శనివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చిన్న కొండపై జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినుకొండ మునిసిపల్ కమిషనర్ తోట కృష్ణవేణి, డి వెంకయ్య ఆధ్వర్యంలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. కొండమెట్ల వద్ద వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాల వద్ద నుండి మెట్ల మార్గంలో చిన్న కొండ వరకు భక్తుల సౌకర్యార్థం అధికారుల అన్ని ఏర్పాట్లు చేయటం జరిగిందని, త్రాగునీరు, అన్న ప్రసాదాలు, మజ్జిగ తదితర కాల్స్ ఏర్పాటుకు స్థలాలు కేటాయించవలసిందిగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణంలో ఉండటం వలన, ఉత్సవ విగ్రహాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డులో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ఆర్టీసీ వారు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తిరుణాల మహోత్సవాన్ని వినుకొండ పట్టణంలో వైభవంగా జరిపేందుకు వివిధ శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కుల మతాలకతీతంగా జరిగే తొలి ఏకాదశి కొండ పండుగను ప్రజలందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, టిడిపి నాయకులు పీవీ సురేష్ బాబు, ఆయుబ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తాలి పేరు ప్రాజెక్టుకు.. వరద నీరు...





**- 1298. క్యూచెక్కుల. . నీరు విడుదల**

చర్ల జూలై 13 (నిజం న్యూస్) మండలంలోని పెద్ద మిడిసిలేరు మధ్యతరహా ప్రాజెక్టుకు గత మూడు రోజులుగా చతీష్ గడ్ లో కురుస్తున్న వానలకు వాగులు వంకల నుండి వరద నీరు ప్రాజెక్టుకు చేరుకుంది దీంతో ప్రాజెక్టు అధికారులు 3 గేట్లు అడుగు మేర ఎత్తివేసి 1298 క్యూచెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదిలేసినట్లు అధికారులు తెలిపారు..లివరి నాట్లు ప్రారంభం.. మండలంలో విద్యుత్ మోటార్లు. చెరువుల కింద వరి నాట్లు మొదలయ్యాయి తాలి పేరు ఆయకట్టు చర్ల దుమ్ముగూడెం మండలాల్లో వరి సాగు 24 . 500 ఎకరాలు రైతులు సేద్యం చేస్తున్నారు గత సంవత్సరం మిర్చి ధర పలకడంతో రైతులు మిర్చి పంట వైపు మొగ్గు చూపారు వరి పంట విస్తీర్ణ తగ్గింది. మిర్చి పంటకు వైరస్ తెగుళ్లు సోకి దిగుబడి తగ్గిపోయింది ఈ సంవత్సరం రైతులు వరి పంటపై ముద్దు చెబుతున్నారు సుమారు చర్ల దుమ్మగూడెం మండలాల్లో 18వేల ఎకరాల్లో వరి వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు.

## రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

టేకులపల్లి జూలై 13 (నిజం చెబుతాం న్యూస్)సేవలాల్ సేన రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు భూక్య రవి రాథోడ్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. శనివారం టేకులపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభ కరపత్రాలను రాష్ట్ర నాయకులు భూక్య రవి రాథోడ్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ సురేష్ నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సేవాలాల్ సేన త్రిసభ్య కమిటీ ఆదేశానుసారం ఆగస్టు 9న జరుగు ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని సేవాలాల్ సేన సైనికులు,అనుబంధ సంఘ నాయకులు, మేధావులకు పిలుపు నిచ్చారు .బంజారా జాతి కోల్పోతున్న సంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులు మరియు జాతి మనుగడతో పాటు రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీలను వెంటనే అమలు చేయాలని, గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జి ఓ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలిని, ఏజెన్సీ ప్రాంతంలో జి ఓ నెం 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి, నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామ పంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించాలని, తండా అభివృద్ధి బోర్డ్ ఏర్పాటు చేయాలని, పంచాయతీ పరిధిలో అన్ని శాఖల ఉద్యోగాలు గిరిజనులచే భర్తీ చేయాలని, మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక ఎస్టి కమిషన్, ట్రైబల్ అడ్వైజర్ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం బంజారాలను గౌరవించి మంత్రి పదవి కేటాయించి నామినేటెడ్ పదవులలో సముచిత స్థానాన్ని కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన నాయకులు టేకులపల్లి మండల అధ్యక్షులు బానోతు నాగరాజు నాయక్ , జిల్లా నాయకులు గణేష్ నాయక్, హరికిషన్ నాయక్, దల్ సింగ్ నాయక్, వాసు నాయక్, పరశురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాధక్క సంతాప సభను జయప్రదం చేయండి

**- గోడపత్రిక ఆవిష్కరణలో భూక్య హర్జ్య**



టేకులపల్లి జూలై 13(నిజం చెబుతాం న్యూస్) సిపిఐ ఎంఎల్ సీనియర్ నాయకులు గోదావరి లోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి(సిపి) జీవిత సహచరి అయినా కామ్రేడ్ రాధక్క సంతాప సభను జూలై 14న వరంగల్ లో నిర్వహిస్తు న్నందున జయప్రదం చేయాలని సిపిఐ(ఎంఎల్)న్యూడేమొక్రసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు భూక్యహర్జ్య కోరారు. అమరజీవి రాదక్క సంతాప సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం టేకులపల్లి మండలం బద్దుతండ గ్రామం లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జరగనున్న ఈ సంతాప సభకు గంగుల దయాకర్ అధ్యక్షత వహిస్తారని, సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాదినేని వెంకటేశ్వర రావు, రాష్ట్ర నాయకులు కే.గోవర్ధన్, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ వి.సంధ్య, ఐఎఫ్ టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసు, న్యూడెమోక్రసీ ఏరియా నాయకులు మోకాళ్ల మురళీ కృష్ణ, పి వై ఎల్ ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, న్యూడేమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు, ఏకె ఎంఎస్ రాష్ట్ర నాయకులు బాలరాజు తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, భూక్య. నర్సింగ్, ధారవత్. ఈర్య, శంకర్, బొడ. లింబా, భీముడు, హర్యి, లక్ష్మణ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవలెను



కరకగూడెం జులై 13 (నిజం న్యూస్):కరకగూడెం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కారం మధు గాంధీనగర్ గ్రామంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు సంబంధించిన వ్యాధులకు ట్రీట్మెంట్ చేయడం జరిగింది ,మరియు సీజనల్ వ్యాధులైనటువంటి మలేరియా ,డెంగ్యూ జబ్బులను నివారించుటకై ప్రజలంతా తమ బాధ్యతగా చైతన్యవంతంతో తమ ఇండ్లలోని గోళాలు, డ్రమ్ములు, ప్లాస్టిక్ డబ్బాలలోని నీటిలో తోక పురుగులు(దోమల లార్వా లు) లేకుండా క్లీన్ చేసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది మరియు గ్రామమంతటా డ్రైడ్ యాక్టివిటీస్(ఆంటీ లార్వల్ ఆపరేషన్), ఫీవర్ సర్వే కండక్ట్ చేయడం జరిగింది మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అంతా వర్షం సైతం లెక్కచేయకుండా కాలినడకన రెండు కిలోమీటర్లు బైక్స్ కూడా వెళ్ళలేనటువంటి మట్టి రోడ్డులో నడుస్తూ గ్రామానికి చేరుకొని వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, నరసింహ, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ పాల్గొనడం జరిగింది

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం



బోనకల్ : జూలై 13 నిజం చెపుతం మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలోని కెవిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత పది సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి ఇటీవలే బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రమేష్,శ్రీదేవి,సుభాని,పిఈటి మాధవరావులకు గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు చైర్మన్ బండి పుల్లయ్య సామాజిక కార్యకర్త మరీదు బరకయ్య లు ఘనంగా సన్మానించి,వీడ్కోలు పలికారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత విధ్యావంతులుగా తీర్చిదిద్ది వారికి ఆళ్లపాడు గ్రామం తరుపున హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.వారు ఎక్కడ బోధన కొనసాగించిన అక్కడ కూడా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రధానోపాధ్యాయులు అమ్మ కమిటీ చైర్మన్ సభ్యురాలు నాగలక్ష్మి విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి ఘన సన్మానం



బోనకల్ : జూలై 13 నిజం చెపుతా%శీ% శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శివసేన రెడ్డి ని ఖమ్మం జిల్లా బోనకల్ కు చెందిన అంతర్జాతీయ బోనకల్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు భూక్య ఉమా, ప్రియాంక, అజ్జుర్ కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగినది. రాష్ట్రవ్యాప్తంగా బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి, వాటిని పరిష్కరించాలని కోరారు. అనుకూలంగా స్పందించిన చైర్మన్ త్వరలోనే క్రీడాకారుల సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు.

## చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

**- కన్నీరు మున్నిరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు**



బోనకల్ : జులై 13 నిజం చెపుతా%శీ%సరదాగా చేపలు వేటకు వెళ్లి యువకుడు మృత్యువాత పడ్డ సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది.. బంధువులు స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం బోనకల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్టి పర్పస్ వర్కరుగా విధులు నిర్వహిస్తున్న బోనకల్ గ్రామానికి చెందిన మరీదు లక్ష్మణ్ (38) రెండవ శనివారం సెలవు కావడంతో ఉదయం ఆళ్లపాడు వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ పక్కన ఉన్న నీటి మడుగులో చేపల వేటకు వల తీసుకోని వెళ్లి వల విసురుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు మడుగులో పడిపోయాడు.వల చిక్కుకోవడం వలన ఊపిరి ఆడక కేకలు వేయడం తో చుట్టుపక్కల పొలాల్లో పని చేసుకొనేవారు గమనించి కోన ఊపిరి తో ఉన్న లక్ష్మణ్ ను ఆసుపత్రి కి తరలిస్తుండగా మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని బోనకల్ పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి పంచనామా నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. మృతదేహాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

## జిల్లాలోఇందిరామహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**




నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 13 (నిజం న్యూస్)నారాయణ పేట జిల్లాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లాలోని నారాయణ పేట, మక్తల్, కొస్గి పట్టణ కేంద్రాలలోని ప్రభుత్వ సామాజిక భవనాలను గుర్తించి వాటిలో వీలైనంత త్వరగా మహిళా శక్తి క్యాంటీన్లను ప్రారంభించాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సెర్ఫ్ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకుని జిల్లాను రాష్ట్రంలోనే ముందు వరుసలో నిలపాలని సూచించారు. న్యూ ఎంటర్ ప్రైజెస్ యూనిట్ల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. పిఎంఎఫ్ఎంఈ యూనిట్ల ను రెండు రోజుల్లో గుర్తించాలన్నారు. డైరీ ఎనిమల్స్ 35 యూనిట్లను కూడా రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో కోయిల్ సాగర్, కృష్ణా మండలం గూడేబల్లూరులో గుర్తించిన ఫిష్ మొబైల్ వెహికల్ యూనిట్లతో పాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మహిళా శక్తి యూనిట్ లను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆమె ఆదేశించారు. అలాగే జిల్లాలో 7 పౌల్ట్రీ మదర్ యూనిట్లు ఉన్నాయని ఆమె తెలిపారు. మరికల్ మండలంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్ మెంట్ ను గుర్తించాలన్నారు. మహిళా శక్తికి సంబంధించిన అన్ని కార్యక్రమాలను జిల్లాలో ఏర్పాటు చేసేందుకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రజా పాలన కేంద్రాలను అధికారులు సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. జిల్లాకు మంజూరైన 10 మీ సేవా కేంద్రాల నిర్వహణ బాధ్యతలను ఉన్నత విద్యార్హత కలిగిన నిరుద్యోగులకు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఊట్కూరు మండలంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే రైస్ మిల్ స్థల సేకరణ ఎంతవరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, డిఆర్డిఓ రాజేశ్వరి, మున్సిపల్ కమిషనర్లు, డిపిఎంలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ పూర్వరూపం





**- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రివర్యులు పిలుపు మేరకు**

**- ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో పది మొక్కలు నాటాలి**

**- పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్**

వనపర్తి జిల్లా స్టాపర్ పెద్ది గారి రంజిత్ కుమార్ జూలై 12 నిజం చెపుతాం న్యూస్ వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రామ్ అధ్యక్షతన నిర్వహించిన భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా.శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి నుండి ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో పది మొక్కలు నాటాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి పిలుపు మేరకు వనపర్తి పట్టణంలోని 25 వార్డులో పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ఆధ్వరంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి మరియు ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి,రామన్న వెంకటేశ్వర రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీమతి సుమిత్రమ్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, పట్టణ నాయకులు చిలుక లక్ష్మీనారాయణ,జ్ఞానేశ్వర్,కడమంచి శివ,శివ గౌడ్,పద్మ,జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, కార్యకర్తలు మరియు కాలనీవాసులు చంద్రుడు,జమున,అలివేలమ్మ, ఆనంద్ కుమార్,విజయ,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కడుపు కొట్టి రేషన్ బియ్యాన్ని గుంటనక్కల్లా తన్నుకు పోతున్న అక్రమ దందాగాళ్ళు రేషన్ మాఫియా

**- అధికారుల చర్యలేమవుతున్నాయి.**

**- నిఘావర్గాల నిఘా ఏమవుతుంది**

**- రేషన్ దందాకు అడ్డు కట్ట లేదా.**

పెనుబల్లి, జులై 13(నిజం చెపుతాం )ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలంలోరేషన్ బియ్యం ఎదేచ్ఛగా, అడ్డు అదుపు లేకుండా అధికారుల కళ్ళుకప్పి అక్రమరవాణాజరుగుతుందని గ్రామాలలో ప్రజా ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి, పేదలశ్రేయస్సు కోసం వారు కూడా రెండు పూటలు బియ్యం తొ కడుపు నింపు కోవాలనే సదుద్దేశ్యంతొనాటి ప్రభుత్వాలుప్రవేశ పెట్టిన ఈ పథకం అక్రమార్కుల జేబులు నింపుతుంది,రెక్కాడితే గాని డొక్కాడని బడుగు బలహీన వర్గాల పేదలకు అందాలసిన బియ్యాన్ని గోతికాడ గుంట నక్కల్లా కాపుకాసి, వారి ఆర్థిక బలహీనతలను సొమ్ము చేసుకొనివారి వద్ద నుండి రేషన్ బియ్యాని కొల్లకొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు,రేషన్ అక్రమార్గం పట్టకుండా, అక్రమార్కులకు అడ్డు కట్ట వేసేందుకు సంబందిత అధికారులు తీసుకున్న ముందు జాగ్రత్త చర్యలు ఏమవుతున్నాయి, నిగావర్గాలు చేసే ప్రయిత్నాలు ఏమవుతున్నాయి, రేషన్ అక్రమార్కుల భరతం పట్టే యాక్ట్ లు ఏ మైనాయి.. ఇవ్వన్నీ..ఈ చర్యలన్నీ రేషన్ అక్రమార్కులకు బలాదూరేనా.. అనేది అంతు పట్టని ప్రశ్న,పెనుబల్లి మండలం లో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా దర్జాగ నడుస్తోంది. అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు అధికారులు అనేక చర్యలు తీసుకున్న రేషన్ మాఫియా అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు,రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎన్ని సంస్కరణలు తెచ్చిన.. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించినా ఫలితం లేకుండాపోతోంది,సరైన నిఘా లేకపోవడం, సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వల్లే ఈ అక్రమ దందా దర్జాగా సాగుతోందనేది గుప్పుమంటున్న ప్రజల ఆరోపణలు,రేషన్ డీలర్ లే డాన్ లకు ఏజెంట్లు గా మారి స్వయంగా బియ్యాన్ని కొనుగోలు చేసి రాత్రికి రాత్రే రాష్ట్ర సరిహద్దు దాటిస్తున్నారు, మరో వైపు గ్రామాల్లో రేషన్ బియ్యం సేకరించడానికి ఏజెంట్లను నియమించుకొని రూ.15 కి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నారు,సేకరించిన రేషన్ బియ్యాన్ని రాత్రి వేళ్లలో అక్రమ రవాణా ఇబ్బందిగా ఉండటం తో తెల్లవారుజామున అధికారులు గ్రామస్థులు నిద్రకు ఉపక్రమించే సమయంలోగుట్టు చప్పుడుగా దర్జాగా రేషన్ బియ్యాన్నిగమ్యానికి తరలిస్తున్నారు,తెల్లవారు జామున 3 గంటల నుంచి ఉదయం వరకు అక్రమ రవాణా కొనసాగుతుందని ఆయా గ్రామాల ప్రజలు బహిరంగానే చర్చించుకోవడం విశేషం,అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకపోవడంతో అక్రమార్కుల వ్యాపారం మూడు పూలు, ఆరుకాయలుగా విరాజిల్లుతోంది, అంతేకాకుండా రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న దళారులను, వ్యాపారులను అదుపులోకి తీసుకుని జరిమానాలతోనే సరిపెడుతున్నారే తప్ప.. కఠిన చర్యలు తీసుకోపోవడంతోభయపడకుండా అక్రమ మార్కులు కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పర్చినా ఇట్లే బెయిల్పై వచ్చి తిరిగి అదే అక్రమ సాగించడంతో రేషన్ బియ్యం అక్రమ దందా ఆగడం లేదని సంబంధిత శాఖ అధికారులు వాపోతున్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



జూలై 13 (నిజం చెపుతాం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం వైరా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో పర్యటించనున్నారు ఉదయం 10 గంటలకు స్థానిక రైల్వే స్టేషన్ను సందర్శించి,అక్కడ ప్రయాణికుల మౌలిక వసతులను పరిశీలించనున్నారు అనంతరం మధ్యాహ్నం12గంటల నుంచి కొత్తగూడెంలోని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు చుంచుపల్లి,లక్ష్మీదేవి పల్లి, సుజాతనగర్ మండలాల, కొత్తగూడెం పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలను కలవనున్నట్లు ఎంపీ రఘురాం రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు ఆ తర్వాత సాయంత్రం 4 గంటలకు పెద్దమ్మ తల్లి దేవస్థానానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు4:30 గంటలకు కేటీపీఎస్ అతిథి గృహానికి చేరుకుంటారు అక్కడ పాల్వంచ రూరల్,పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను కలవనున్నారు పార్టీ శ్రేణులతో ఆత్మీయంగా చర్చించడంతోపాటు స్థానికంగా సమస్యలను తెలుసుకోనున్నారు

## మహాత్మా జ్యోతిబా పూలే వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయింపు

**- వైరా మండలం రెబ్బవరం**



జూలై 13 (నిజం చెపుతాం న్యూస్): వైరావైరా నియోజకవర్గ పరిధిలోని రెబ్బవరం గ్రామంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నందు విద్యార్థినులకు భోజనం సరిగా వండి పెట్టడం లేదని ఈ రోజు తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు ఇక్కడున్న మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించవలసి ఉండగా పూర్తి విరుద్ధంగా ఉందని,సరైన విధానంలో వంట చేయడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు అధికారులు కలగజేసుకొని ఈ పాఠశాల పై చర్య తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## ఏరియా హాస్పిటల్ ను సందర్శించిన జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్




జిల్లా ప్రతినిధి: జులై 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సింగరేణి కాలరీస్ ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ డివై.సిఎంఓ మేరీ కుమారి కలిసి శనివారం నాడు పివి కాలనీలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా హాస్పిటల్ లోని అన్నీ వార్డులను పరిశీలించడం జరిగింది. చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుస్కున్నారు. వారికి అవసరమైన చికిత్స అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ... వర్షాకాలము నందు సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నాయి. వాటి నుంచి కాపాడుకోవడానికి గాను ప్రజలందరు ఇంటా బయట పరిశుభ్రతను పాటించాలి.

## లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి జూలై 13 నిజం న్యూస్ గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ముక్కులు చెల్లించుకున్న వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి.ఆలయాని చేరుకున్న కూడా చైర్మన్ కు అర్చకులు అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం వేద పండితులు ఇనుగాలకు ఆశీర్వాదం పలికారు. ఈ సందర్భంగా కూడా చైర్మన్ ఆలయ స్థితి గతులపై ఆలయ ఈవో తో అధికారులతో చర్చించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం విస్తృతంగా ముక్కలు నాటే కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో మొక్కలను నాటారు ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలు నాటి వాటిని రక్షించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి జులై 13 నిజం న్యూస్ సంగెం మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఈరోజు వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి వరంగల్ కూడా చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా కూడా చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కందగట్ల నరహరి గుమ్మడి హరిబాబు కాగితాల జగన్నాథ చారి కాబట్టి వెంకటయ్య మెట్టుపల్లి మల్లయ్య దండ నరేష్ మునుకుంట్ల మోహన్ గోపతి రాజకుమార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురం మండల క్లస్టర్ పరిధిలో వైద్య బృందాలు ఫీవర్ సర్వే



వెంకటాపురం (నూగూరు) జులై/13 మండలంలోని నూగూరు చిరుత పల్లి పీహెచ్ సి పరిధిలోని, గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ఫీవర్ సర్వే చేసి, వైద్యా శిబిరాన్ని నిర్వహించారు. ఈ సర్వేలో 46 సస్పెక్ట్ కేసులు గుర్తించి, మలేరియా ఆర్ డి టి చేసి గుర్తించిన వాటిలో నెగెటివ్ వచ్చాయి అని తెలిపారు.లిగ్రామాలలో వైద్య సిబ్బంది ప్రతీ ఇంటికి వెళ్లి వ్యాధులు ప్రబలకుండా పరశ్రుభ్రత పాటించాలని సూచనలు చేస్తూ. వైద్య సిబ్బంది గ్రామాలలో సర్వే ద్వారా ప్రజలకు పలు సూచనలు చేస్తూ, దోమలు కుట్టకుండా దోమ తెరలువాడాలి, అని ఎల్లప్పుడూ శుద్ధి చేసిన పరిశ్రుభ్రమైన నీటిని తాగాలని, ప్రతి ఇంటి ఆవరణలో, మరియు ఇంటి లోపల అత్యంత పరిశ్రుభ్రముగ ఉంచుకోవాలని అని వర్ష కాలలో వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు స్వతగా అలవాటు చేసుకోవాలని ఈ సందర్మముగ గ్రామాలలో ప్రజలకు అవగాహన కలిగించారు. ఇందులో భాగంగా సూపర్వైజర్ యాక. లక్ష్మి, ఎ యన్ యం స్వరూప, సరస్వతి,ఆశలు పాల్గోన్నారు.

## ప్రజల మన్ననలు పొందే లాగా పని చేయడం పోలీసు ప్రధాన లక్ష్యం

**- సిబ్బంది, ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు మెరుగుపర్చడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలి**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకుమహబూబాబాద్ జిల్లా పరిధిలో నీ అన్ని పోలీస్ స్టేషన్స్ లలో సిబ్బందితో ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు పై మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఇందులో ముఖ్యంగా ఫంక్షనల్ వర్టికల్స్ పనితిరు మెరుగు పరచడానికి చేయవలసిన పనులు గురించి సిబ్బంది తో చర్చించారు.100 డయల్ ఫిర్యాదుల పట్ల వేగవంతమైన స్పందన ఇస్తూ ప్రజలకు మెరుగైన సేవలుఅందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలనిపోలీసు సిబ్బందిప్రతిఒక్కరుబాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలనిసైబర్ నేరాల పట్ల ప్రజలతోపాటు యువతను అప్రమత్తం చేయాలనిగంజాయి, గుడుంబా పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని, పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చర్చించడం జరిగింది.

## అశోక్ నగర్ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సైనిక్ అకాడమి ఎన్ సి సి విద్యార్థుల ఆధ్వర్యంలో పేపర్ బ్యాగ్ డే పై అవగాహనా కార్యక్రమం






**- అకాడమీ ప్రిన్సిపాల్ ఏ. శ్రీనివాస స్వామి**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 13(నిజం న్యూస్ )ఖానాపురం మండలంలోని అశోక్ నగర్ లో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ సైనిక్ అకాడమి ఎన్ సి సి విద్యార్థులు పేపర్ బ్యాగ్ వాడకం మరియు ఉపయోగం గురించి ప్రజలకు తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రిన్సిపల్ ఏ. శ్రీనివాస స్వామి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో పెద్ద పెద్ద బట్టల షాపింగ్ మాల్స్ లో పేపర్ బ్యాగ్స్ సర్వసాధారణమైందని ఇదివరకటి రోజుల్లో అయితే ఎక్కువగా ప్లాస్టిక్ బ్యాగులు వాడేవారు కానీ ఇప్పుడు వీటి స్థానంలో పేపర్ బ్యాగ్స్ వచ్చాయని అవి పర్యావరణానికి హాని చేయకూడదనే ఉద్దేశంతోనే వీటిని ప్రోత్సహిస్తున్నారని తెలిపారు ఈ కారణంగా జూలై 12వ తేదీని పేపర్ బ్యాగ్ డే గా సెలబ్రేట్ చేస్తున్నారు అని చెప్పడం జరిగింది ప్లాస్టిక్ బదులు పేపర్ బ్యాగ్ ని ప్రోత్సహించడానికి ఈరోజు అని తెలిపినారు ఎన్ని నినాదాలు చేసినా ఎన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ప్లాస్టిక్ వాడడం తగ్గడం లేదు చాలా చోట్ల ప్లాస్టిక్ సంచులు పర్యావరణానికి హాని కలిగిస్తాయి చాలాచోట్ల వీటిని వాడి పడేసిన తర్వాత జంతువులు వీటిని తింటున్నాయని దీంతో వాటిని అవి జీర్ణం చేసుకోలేక ఇబ్బందులు పడి ప్రాణాలు కూడా కోల్పోతున్నాయి కావున ఎన్సిసి క్యాడెట్లు పర్యావరణాన్ని మరియు భవిష్యత్ తరాలు బాగుండాలని వారు ఆవరణలో ఉన్నటువంటి కిరాణా దుకాణంలో, పండ్లు అమ్మే వారి దగ్గరికి ర్యాలీ రూపంలో వెళ్లి ప్లాస్టిక్ వాడడం వలన వచ్చే పర్యావరణముప్పును వారికి చెప్పడం జరిగింది చేపట్టిన ఇట్టి అవగాహన కార్యక్రమానికి కళాశాలప్రిన్సిపాల్ ఎ.శ్రీనివాస స్వామి ,డైరెక్టర్ కల్నానన్ శ్రీ ఎడ్ల శ్రీనివాస్ , వైస్ ప్రిన్సిపాల్ శ్రీ శేరి కుమార్ , బి.వెంకటేశ్వర్లు,ఏడుకొండలు సిబ్బంది హాజరు అయినారు.

## ముదిరాజులను బిసిడి నుంచి బిసిఏలోకి మార్చాలి

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్,**



నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 13(నిజం న్యూస్ )వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్,ఎన్ ఆర్ ఐ విభాగం రాష్ట్ర ఇంచార్జ్ శానబోయిన రాజ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తం లో భాగంగా ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో ఆవిష్కరణ చేశారు.ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు.ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.లిచెరువులు కుంటల పై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు.త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా మత్స్యశాఖ చీఫ్ ప్రమోటార్ చొప్పరి సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం, జిల్లా నాయకులు గుంటుక సోమయ్య, గోనెల నరహరి, వివిధ మండలాల అధ్యక్షులు నూనె నర్సయ్య, దామ సాంబయ్య, తోట సాంబయ్య, పల్లె రమేష్, పట్టణ నాయకులు కీసరి వెంకటేశ్వర్లు, నాయిని వేణుచంద్, ద్యాగల కిరణ్, మౌటం రవి, బొల్ల స్వామి, పెండ్యాల సారయ్య, మత్స్యశాఖ సొసైటీ బాధ్యులు, వివిధ గ్రామాల పెద్దమనుషులులి పాల్గొనడం జరిగింది.

## మార్చురీ వాహనాలకు అడ్డాగా మానుకోట ప్రెస్ క్లబ్

**- మూతబడ్డ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తున్న జర్నలిస్టులు ?**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13, (నిజం న్యూస్).మహబూబాబాద్ పట్టణం లోని ప్రెస్ క్లబ్ నిరుపయోగంగా మూతపడి ఉండడంతో ప్రారంభోత్సవం కొరకు ఎదురు చూస్తున్న జర్నలిస్టులు?.మహబూబాబాద్ లోని సీనియర్ జర్నలిస్టులు ముందు చూపుతో జర్నలిస్టుల భవిష్యత్తు నూ దృష్టిలో ఉంచుకొని , ప్రెస్ క్లబ్ అడ్డాగా వార్తల సేకరణ, కార్యచరణను ప్రారంభించుటకు ఎంతగానో శ్రమించి ,స్థలాన్నిఏర్పరచుకొని , ప్రెస్క్లబ్బునిర్మించడంజరిగింది.మహబూబాబాద్ నూతనంగా జిల్లాగా ఏర్పడిన, గతంలో సీనియర్ జర్నలిస్టులు నిర్మించిన మహబూబాబాద్ జిల్లా ప్రెస్ క్లబ్ ఎక్కడి గొంగళి అక్కడే అనే మాదిరిగా, కార్యాచరణను ప్రారంభించే నేటి తరం (జర్నలిస్ట్ లు) వేరు , వేరు యూనియన్ల లొ ఉన్నత పదవులను అలంకరించిన యూనియన్ పెద్దలు వారి యొక్క స్థానాన్ని పదిల పరుచు కునేందుకు, కుంటి సాకులతో కాలాన్ని గడుపుతూ, ప్రెస్ క్లబ్ సమస్యను పట్టించుకునే పెద్ద మనుషులే కరువయ్యారు.మహబూబాబాద్ జిల్లాలోని మండలలలో స్థానిక జర్నలిస్టులు ప్రెస్ క్లబ్బు ఏర్పాట్లకు, జిల్లాలోని స్థానిక యూనియన్ల పెద్దలను ఆహ్వానించి వారి చేతుల మీదిగానే ప్రారంభోత్సవాలు జరుపుతున్న,మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడి సుమారుగా 8 సంవత్సరముల కాలంగడుస్తున్నను,యూనియన్ల కు అతీతంగా , జిల్లా ప్రెస్ క్లబ్ కొరకు యూనియన్ల ఐక్యత లోపంతో మహబూబాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను పట్టించుకునే నాధుడు లేక ప్రెస్ క్లబ్భవనంమూగబోయింది. అన్ని రంగాలలో యువత ముందుకు రావాలని పదేపదే పెద్దలు ఆశాభావం వ్యక్త పరుస్తున్న నేటి తరంలో జర్నలిజం అనే మక్కువతో నేడు యువత విలేకరులుగా ముందుకు వస్తూ జర్నలిజంలో కొనసాగు తుండగా, నూతనంగా విచ్చేసిన జూనియర్ విలేకర్లకు సీనియర్లు వారి అనుభవాన్ని తెలియపరిచి సమాజం యొక్క సమస్యల పరిష్కారానికి , ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు ఉండేలా సీనియర్జర్నలిస్టులు , తమ అనుభవాన్ని జర్నలిజం మీద మక్కువతో ఈ వృత్తిలోకి వస్తున్న యువతకు దిశా, నిర్దేశం సీనియర్ జర్నలిస్టు మాత్రమేచేయగలరు.మహబూబాబాద్ పట్టణంలోని జర్నలిస్టు యూనియన్ లు అనేకం ఉండడంతో, అ ఆ యూనియన్ల ఉన్నత పదవులను అలంకరించిన పెద్దల మధ్య ఐక్యత లోపంతో , మహబూబాబాద్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ యధావిధిగా కొనసాగించ కుండా, ఉన్న ప్రెస్ క్లబ్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు ఆలోచన చేస్తూ నిధుల కొరకు గత ప్రభుత్వ హయాంలో మానుకోట ఎం ఎల్ ఏ శంకర్ నాయక్, మంత్రి సత్యవతి రాథోడ్, ఎం ఎల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ కవిత, మిగతా రాజకీయ నాయకులను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి అవసరమైన నిధులు (విడుదల) ఇవ్వమని కోరగా, చేస్తామని హామీ కూడా ఇవ్వడం జరిగింది. ప్రెస్ క్లబ్ నూతన బిల్డింగ్ నిర్మాణం కొరకు కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహకరిస్తాం అని చెప్పి నటువంటి హామీని ఐక్యత లోపంతో కోల్పోయాం. ప్రస్తుతం ప్రెస్ క్లబ్ స్థలం ఇరు వైపులా గవర్నమెంట్ హాస్పిటల్ అంబులెన్స్, మార్చురీ వాహనాలు , ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చే రోగుల వాహనాలు సైతం ప్రెస్ క్లబ్ ప్రాంగణంలోనే ఇష్టాను సారంగా నిలుపుతూ, అసంఘటిత కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నందున, ప్రతి ఒక్క జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ అభివృద్ధి కొరకు ఐక్యతతో ముందుకు రండి.ప్రెస్ క్లబ్ బాధ్యతలు స్వీకరించుటకు అన్ని యూనియన్ల నుండి నాయకత్వం కొరకు పోటాపోటీ కచ్చితంగా ఉంటుంది. నిజంగా జర్నలిస్టుల మేలు కోరుకునే నాయకులు మీరే అయితే మహబూబాబాద్ పట్టణంలోని ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ ను యధావిధిగా ముందు ప్రారంభం చేసుకుని, డబ్బులు సమకూర్చు కున్న తర్వాత నూతన భవనం గురించి ఆలోచన చేసు కునేందుకు సహకరిస్తారు. మానుకోట ప్రెస్ క్లబ్ పునః ప్రారంభం దిశగా యూనియన్ల బాధ్యులు మొదట తాత్కాలిక మైన కమిటీని వేసి, ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నిక నిర్వహించి, సభ్యత్వాలను ఇస్తూ, జర్నలిస్టులకు అండగా ఉంటూ, ప్రెస్ క్లబ్ పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు గాను కృషి చేస్తారని ఆశిస్తూ, ఆశా భావం వ్యక్త పరుస్తున్న మహబూబాబాద్ జర్నలిస్టు లు.

## 14వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేలా

**- జూలై 14 వ తేది నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు.**

**- జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జునుగు మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి కోర్సు అభిమన్యుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13, (నిజం న్యూస్)పంట మార్పిడి చేసి ఎకరానికి లక్ష రూపాయల నికర ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే కార్యక్రమంలో భాగం గా జిల్లా లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ మేలా ను జూలై 14 వ తేదీ నుండి సెప్టెంబర్ 30 వ తేదీ వరకు చేపడుతున్నామని జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి. జినుగు. మరియన్న, జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. కావున జిల్లా లో నీటి వసతి వున్న ప్రతి రైతు పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్ సాగు చేపట్టి ఎకరానికి నికర ఆదాయం పొందాలని తెలిపారు. తొర్రూరు మండలం హరిపిరాలలో జరిగే కార్యక్రమంలో రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు.

## ఆగ్రో ఫారెస్ట్రీ వ్యవసాయ విధానం ఉత్తమమైనది

**- సమ్మక్క సారక్క రైతు ఉత్పత్తిదారుల కంపెనీ**




నర్సంపేట టౌన్ రిపోర్టర్ జులై 13(నిజం న్యూస్ )డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియా వారి సహకారంతో సమ్మక్క సారక్క రైతు ఉత్పత్తిదారుల కంపెనీ వారు సుస్థిర నేల యాజమాన్యం ప్రాజెక్ట్ నిర్వహిస్తున్నారు. ప్రాజెక్ట్ లో భాగంగా రైతులు మారుతున్న వాతావరణ పరిస్థితులను అధిగమించుటకు ఆగ్రో ఫారెస్ట్రీ వ్యవసాయ విధానం (మామిడింపత్తి), (నిమ్మంపత్తి), (జామంపత్తి), (మునగ ం పత్తి) వల్ల రైతు నష్ట పోకుండా ఉండుటకు ఆగ్రో ఫారెస్ట్రీ వ్యవసాయ ఉపయోగ పడుతుంది అని నర్సంపేట పీయూ మేనేజర్ తీటి శ్రీధర్ తెలిపారు. ఈ సంస్థ వారు అందిస్తున్న నాణ్యమైన మామిడి, జామ, నిమ్మ, సపోటా, మునగ వంటి మొక్కలను రైతులు తీసుకొని తోటలు పెట్టుకోవాలని సూచించారు. నర్సంపేట మండలం , ఇప్పలతండా గ్రామంలో, గుగులోత్ ఈర్య మునగ తోట పెట్టుటకు సంస్థ వారు మొక్కలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత గారు సంస్థ సిబ్బంది స్రవంతి, కోటేశ్వరి ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు వడ్డేపల్లి సుధాకర్ మృతి



వరంగల్ ప్రతినిధి జూలై 13 న్యూస్ న్యూస్ వరంగల్ మామునూర్ గ్రామానికి చెందిన వడ్డేపల్లి సుధాకర్ మాములూరు నాల్గవ బేటాలయంలో విధులు నిర్వహిస్తున్న క్రమంగా ఈరోజు ఉదయం 5 గంటలకు సుధాకర్ ఇంటి నుండి బెటాలియన్ బయలుదేరుతుండగా వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి సమీపంలోని జ్యోతిరావు పూలే పాఠశాల ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని స్థానికులు చెప్పడం జరిగింది. సుధాకర్ రోజు మాదిరిగా నే విధులకు హాజరయ్యేందుకు వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం స్తంభవించిందని అన్నారు. మామునూరు గ్రామానికి చెందిన వడ్డేపల్లి సుధాకర్ హెచ్ జి 464 రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణను ప్రారంభించారు

## వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి

**- ధరణీ హాస్పటల్ ముందు కుటుంబం సభ్యులు నిరసన.**

**- నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్.**






మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 13,( నిజం న్యూస్)మహబూబాబాద్ పట్టణంలో వైద్యుల నిర్లక్ష్యంతో బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. కుటుంబం సభ్యులు వివరాల మేరకు.. డోర్నకల్ మండలం బుర్గంపాడు గ్రామన్నికి చెందిన కొత్త రాంబాబు కుమారుడు కొత్త తనీష్ ,వరిబిజం (హేడోసిర్) సమస్యతో బాధపడుతుంటే, మహబూబాబాద్ సురక్ష హాస్పటల్ చూపించగా, డాక్టర్ రామకృష్ణ బాలుడికి ఆపరేషన్ చేయాలని సూచించగా తల్లి తండ్రుల వైద్యులు చెప్పిన డబ్బులను హాస్పటల్ యాజమాన్యానికి అందచేసి సర్జరీ చేయడం జరిగింది. డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడు ప్రాణాపాయం స్థితిలో ఉండటం కనిపెట్టిన డాక్టర్ చేతులు దులుపుకోవాలని బాబు కు వేరే సమస్య ఉందంటూ స్థానిక ధరణి హాస్పిటల్ లో తల్లిదండ్రులకు తెలియకుండా అంబులెన్స్ ద్వారా సదర్ డాక్టర్ చేర్పించాడు. బాలుడు తల్లిదండ్రులకు అనుమానం వచ్చి డాక్టర్ ను నిలదీయగా మీకు గోడవ కావాల బాలుడు ఆరోగ్యం కావాల అని సదరు డాక్టరు తల్లిదండ్రులను దబాయించడం చేశాడు. శుక్రవారం ఉదయం మధ్యాహ్నం 12 గంటలకు ధరణి హాస్పిటల్ లో అడ్మిన్ చేయించాడు. శనివారం ఉదయం 6 గంటలకు తన్విస్ చనిపోవడం జరిగింది. తదుపరి ఆ ఊరి గ్రామస్తులు పిల్లవాని శవంతో ధరణి హాస్పిటల్ ముందు ధర్నా చేయడం జరిగింది. బాలునీ తల్లిదండ్రులకు సంబంధిత డాక్టర్లు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేయడం జరిగింది.

## మృతని కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం



మాడ్గుల జూలై 13 (నిజంచెవ్పుతాం):మాడ్గుల మండలంలోని నల్లవారి పల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీశైలం కుమారుడు జాను అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయం అదే గ్రామానికి చెందిన ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉప్పల ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి తాజా మాజీ జెడ్పిటిసి,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ట్రస్ట్ సభ్యుల ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు 3000/ వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలోతెలగమల్ల వంశీ, మాజీ వార్డు సభ్యుడు గజ్జ వెంకటయ్య, కలకొండ రాజేష్, మారుపాకుల వెంకట్ నారాయణ, బొడ్డుపల్లి సత్యనారి,యాదగిరి, నరేందర్, ప్రవీణ్, సుభాష్, రవి,వినయ్,జగదీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ని వీడిన ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, 13 జులై ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఎమ్మెల్యే గాంధీతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, హైదర్ నగర్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యే గాంధీ తో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## సిఐ నాగరాజు గౌడ్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల జులై 13 (నిజం చెవ్పుతాం):మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మాడ్గుల సిఐగా నాగరాజు గౌడ్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా శనివారం కలిసి శాలువతో సత్కరించి అభినందించారు.మండలంలో శాంతి భద్రతల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించి మండల ప్రజల మన్ననలు పొందాలని వారు సిఐని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ ఎంపీపీ అన్నే పాక జంగయ్య,జడల అంజయ్య, అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సామల నిరంజన్ గౌడ్, అవురుపల్లి గ్రామానికి చెందిన గౌని నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో యువతి ఆత్మహత్య



శేరిలింగంపల్లి, 13 జులై ( నిజాం చెపుతాం ) : - అపార్ట్మెంట్ పై నుంచి దూకి యువతి ఆత్మహత్య కు పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మియాపూర్ లోని జనప్రియ అపార్ట్మెంట్ నుంచి శృతి (25) అనే యువతి దూకి ఆత్మహత్య కు పాల్పడింది. స్థానికులు గమనించి హుటాహుటీన చికిత్స నిమిత్తం ఓ ప్రైవేటు ఆస్పత్ర తరలించారు. కాగా అప్పటికే తీవ్ర రక్తస్రావమై.. తీవ్ర గాయాల పాలైన శృతి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కాగా ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. యువతి ఆత్మహత్యకు గల కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి మృతి



మహేశ్వరం, జూలై 13 నిజం, న్యూస్ ప్రతినిధి: జీవితంపై విరక్తి చెంది ఒక వ్యక్తి ఫ్యాన్ కు ఉరేసుకొని చనిపోయిన సంఘటన పహడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పహడీ షరీఫ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సయ్యద్ అజ్మతుల్లా వయస్సు 40 సంవత్సరాలు. జల్పల్లి ముస్తఫా కాలనీలో నివాసం ఉంటున్నాడు. గత మూడు నెలల క్రితం భార్య భర్తల మధ్య గొడవలు కారణంగా అజ్మతుల్లా ఒంటరి జీవితాన్ని కొనసాగిస్తున్నాడు. తన భార్య పిల్లలతో కలిసి ఆమె విడిగా ఉంటుంది. ఈ క్రమంలోనే అజ్మతుల్లా ఒంటరి జీవితాన్ని జీర్ణించుకోలేక శనివారం ఫ్యాన్ కు ఉరివేసుకొని చనిపోయాడు. ఇరుగు, పొరుగు వారు చూసి ఆయన మృతి చెందాడని కుటుంబ సభ్యులకు తెలిపారు. కుటుంబ సభ్యులు వచ్చి చూసేసరికి అతడు ఫ్యాన్ కు వేలాడుతూ కనిపించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పహాడీ షరీఫ్ పోలీసులు తెలిపారు.

## పీర్ల పండుగకు భద్రతను కల్పించాలి

**- ముస్లిం వెల్ఫేర్ సొసైటీ నియోజకవర్గం అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ సమీర్.**



మహేశ్వరం, జూలై 13 నిజం, న్యూస్ ప్రతినిధి:పీర్ల పండుగకు తగిన బందోబస్తును కల్పించాలని మహేశ్వరం నియోజకవర్గం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ సమీర్ అన్నారు.శనివారం మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లకు ముస్లిం సొసైటీ నాయకులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేశ్వరం మండలంలో పీర్ల పండుగను ముస్లిం సోదరులు కుల మతాలకతీతంగా పెద్ద ఎత్తున జరుపుకుంటామని ఆయన అన్నారు. మహేశ్వరంలో పీర్ల పండుగ వేడుకలలో ఎక్కువగా జనాలు వచ్చే అవకాశం ఉన్నందున బందోబస్తును పెంచాలని ఆయన కోరారు. పీర్ల పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సిఐని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్ల పండుగ ఉత్సవ కమిటీ మండల అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్, ముస్లిం సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, టిఆర్ఎస్ పట్టణ శాఖ ఉపాధ్యక్షుడు షేక్ అహ్మద్, సభ్యులు మహమ్మద్ హబీబుద్దీన్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మతిన్ తదితరులు పాల్గొన్నారు.

## విప్రో కార్మికులను తొలగిస్తే ఊరుకునేది లేదు

**- మండల యువ మోర్చా అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్.**



మహేశ్వరం, జూలై 13 నిజం, న్యూస్ ప్రతినిధి:విప్రో కార్మికులను అకారణంగా తొలగిస్తే ఊరుకునేది లేదని మండల యువమోర్చా అధ్యక్షుడు వనంపల్లి శ్రావణ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు సంవత్సరాలుగా విప్రో కంపెనీకి అనేక రకాలుగా సేవలందించిన మహిళా కార్మికులను అకారణంగా తొలగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. విప్రోలో పనిచేసే కార్మికులను విడతలవారిగా తొలగించేందుకు కంపెనీ యాజమాన్యం కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. మహేశ్వరం మండల కేంద్రంలో విప్రో కంపెనీ వస్తే పేదల బతుకులు మారుతాయని అనుకుంటే అవి కొన్ని రోజుల్లోనే కలలుగానే మిగిలిపోయాయని ఆయన అన్నారు. ఇక్కడ కంపెనీ ఏర్పాటు అయితే ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని మేమంతా కంపెనీ ఏర్పాటుకు సహకరించామని ఆయన తెలిపారు. తీరా చూస్తే కంపెనీలో పని చేసే స్థానిక మహిళలను ఏదో ఒక సాకుతో పనుల నుండి తొలగిస్తున్నారని ఆయన చెప్పారు. ఈ ప్రాంత వాసులు, ప్రజలు కష్టపడి పనిచేసే మనస్తత్వం గలవారని ఆయన అన్నారు. తీసేసిన ఉద్యోగులను బేషరత్తుగా కంపెనీలోకి తీసుకోవాలని ఆయన కంపెనీ యాజమాన్యానికి సూచించారు. ఇక్కడ కంపెనీలు వస్తే ఇక్కడ అభివృద్ధి జరుగుతుందనే ఉద్దేశంతో ఇక్కడి రైతులు కంపెనీ కి వారి పొలాలను ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. విప్రో కంపెనీలో పనిచేసే కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఆయన తెలిపారు. ఈ ప్రాంత అర్హులైన ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో యువ మార్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామని ఆయన హెచ్చరించారు.

## వైభవోపేతంగా నిర్వహించిన మియాపూర్ ఇస్కాన్ శ్రీ జగన్నాథ రథయాత్ర





శేరిలింగంపల్లి, 13 జులై ( నిజాం చెపుతాం ) :- చందానగర్ డివిజన్ , ఆర్.ఎస్ బ్రదర్స్ వద్ద నుండి మియాపూర్ విశ్వనాథ్ గార్డెన్స్ వరకు ఇస్కాన్ మియాపూర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని తదనంతరం రథయాత్ర ను ప్రారంభించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని, ఆహ్వానించిన ఇస్కాన్ మియాపూర్ వారికి ధన్యవాదాలు తెలిపారు, ఆ జగన్నాథుడి ఆశీస్సులతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తివేదాంత స్వామి ప్రభూపాద గారు, మియాపూర్ ఇస్కాన్ పెద్దలు, లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, మనోహర్ , రాజేష్ గౌడ్ , బాలాజీ, ఠాకూర్, అశేష భక్త ప్రజానీకం మొదలగు వారు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యసాధనతో ముందుకు సాగాలి

**- సమాజంలో విద్యార్థుల పాత్ర గొప్పది.**

**- మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ.**



మహేశ్వరం, జూలై 13 నిజం, న్యూస్ ప్రతినిధి:విద్యార్థులు ఒక లక్ష సాధన తో ముందుకు సాగాలని, సమాజంలో విద్యార్థుల పాత్ర గొప్పదని మాజీ ఐపీఎస్ అధికారి జెడి లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం టీ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే లో టీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ తీగల కృష్ణారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయ సాధనలో భాగంగా తమ లక్ష్యాన్ని సాధించుకోవాలని ఆయన సూచించారు. కృషి పట్టుదల ఉంటే సమాజంలో సాధించేది ఏది ఉండదని ఆయన పేర్కొన్నారు. నిజ జీవితంలో చదువుతోపాటు గౌరవం, సంస్కారం, మర్యాదలు కూడా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. సమాజం బాగుకోసం విద్యార్థులను ఒక లక్ష సాధనలో నడిపించడంలో తీగల కృష్ణారెడ్డి ప్రతి ఒక్కరికి దార్శనీకుడని ఆయన కొనియాడారు. 2002లో 2005లో రెండు కాలేజీలను స్థాపించి 50 వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని ఆయన అన్నారు. ఆ విద్యార్థులు ఇప్పుడు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తున్నారనీ ఆయన తెలిపారు. జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా మీ లక్ష్యసాధనాన్ని, గమ్యాన్ని మరువద్దని ఆయన పేర్కొన్నారు. సమాజం బాగుపడాలి అంటే అందులో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో ఏదైనా సాధించాలంటే చదువు ఒక్కటే కీలకమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, కళాశాల సెక్రటరీ హరినాథ్ రెడ్డి, ట్రెజరర్ అమర్నాథ్ రెడ్డి, ప్రిన్సిపాల్ లు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్‌లో అంతరాయం

**- ఉదయం.9:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 వరకు.స్వామి రెడ్డి ఎడిఈ**



వెంకటాపురం(నూగూరు)13/జులై.మండలంలోని పలు గ్రామాలకు విద్యుత్ లో అంతరాయం కలుగుతుంది అని కొత్త అదనపు ట్రాన్సఫార్మర్ అమర్చుట వలన, విద్యుత్ లో అంతరాయాలు ఉన్నందున మరమ్మతులు దృష్ట్యా, వినియోగదారులకు ముఖ్య గమనిక ఈరోజు అనగా 14/07/2024 33/11కె వి విద్యుత్ సబ్ స్టేషన్ వెంకటాపురం /లో ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 వరకు ఈరోజు సబ్ స్టేషన్ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ అమర్చుట ఉన్నందువలన విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది కావున వినియోగదారులు సహకరించగలరు అని నిన్న సాయంకాల ఒక ప్రకటనలో తెలియాపరిచారు.

## బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

చేవెళ్ల, జూలై 13 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల కేంద్రంలో గల కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) లో బోధనేతర సిబ్బంది (అటెండర్(1), డే వాచ్మెన్(1) ) పోస్టులను ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేయుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతా రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తులను పాఠశాల పనివేళల్లో కార్యాలయంలో సమర్పించాలన్నారు. విద్యార్హతలు, ప్రతిభ ఆధారంగా నియామకాలు ఉంటాయని తెలిపారు.

## నిరుపేదల ఆరోగ్యానికి భరోసా సీఎంఆర్ఎఫ్

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**



చేవెళ్ల, జూలై 13 (నిజం న్యూస్) : నిరుపేదల ఆరోగ్యానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 80 మందికి మంజూరైన 26 లక్షల 97 వేల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయాలను సీఎం సహాయ నిధి నుంచి అందివ్వడం జరిగిందన్నారు. ఇకపై కూడా ఎక్కువ మొత్తంలో అందిస్తామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు స్థానిక నాయకుల ద్వారా మా దృష్టికి తీసుకువస్తే వారికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండాల రాములు, శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, కర్నె శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు





చేవెళ్ల, జూలై 13 (నిజం న్యూస్) : కాంగ్రెస్ లోకి చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది. చేవెళ్ల మండలంలోని ఆలూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, చేవెళ్ల మండల కుర్వ సంఘం అధ్యక్షుడు కసిరే వెంకటేష్, అదే గ్రామానికి చెందిన బీఆర్ఎస్ చేవెళ్ల మండల యువజన విభాగం అధ్యక్షుడు తోట చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు ఎదిరే రాములు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వీరెందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుండాల రాములు, శ్రీనివాస్ గౌడ్, పాండు యాదవ్, కర్నె శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత గుట్కాను రూపుమాపడమే లక్ష్యం:సిసిఎస్ పోలీసులు





జిన్నారం జులై 13(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం జిన్నారం మండలం లోని ఐడియా బొల్లారం మున్సిపల్ పరిధిలో నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకున్న సిసిఎస్ %ద% బొల్లారం పోలీసులు.భారీ మొత్తం లో గుట్కా సంచులను స్వాధీనం సుమారు 3,50,000 రూపాయల విలువ గల గుట్కా పట్టివేత.(దత్తు -2,00,000 రూపాయలు,రాఖేష్ - 80,000 రూపాయలు, అంకుర్ అగర్వాల్ -70,000 రూపాయలు)నేల రోజుల వ్యవధిలో లక్షల విలువైన గుట్కా పట్టివేత.ఈ గుట్కా పట్టివేతలో బొల్లారం ఎస్ఐ దశరథ, హెడ్ కాన్స్టేబుల్ మల్లేశం, విజేయందర్,సంజయ్, చంద్రశేఖర్, కాన్స్టేబుల్ మోతిరామ్,సిసిఎస్ పోలీసులు ఉన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్:**



తంగళ్లపల్లి, జూలై,13, (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి అందజేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, సబ్బండ వర్గాల అభ్యున్నతికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన విదంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామని, వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశ పెట్టిన ఆరోగ్య శ్రీ నీ ఐదు లక్షల నుండి పది లక్షల వరకు పెంచి నిరుపేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అంద జేయడానికి పాటు పడుతున్నామని అన్నారు. రైతును రాజును చేయడానికి ఆగష్టు లోపు రెండు లక్షల రుణ మాఫీ చేయడానికి సిద్ధంగా వున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తూ పేదల ఇండ్లల్లో వెలుగులు నింపినా ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది, రాబోయే రోజుల్లో నిరుపేదల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వారి జీవితాల్లో వెలుగులు నింపే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్డీఓ, ప్యాక్స్ చైర్మన్లు భాస్కర్ గౌడ్, బండి దేవదాస్, ఏమ్ఆర్ఓ, మాజి జెడ్పీటిసి మంజుల లింగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జే టోనీ, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు



వేములవాడ,జులై 13,(నిజం చెపుతాం) ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోడె మొక్కులు చెల్లించుకున్నారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావును స్వామివారి మండపంలో అర్చకులు వేదొక్త మంత్రాలతో ఆశీర్వచనం చేశారు.అనంతరం ఆలయ ఏ ఈ ఓ ప్రతాప నవీన్, బి. తి రు వ తి రా వు, సి రి గి రి శ్రీరాములు స్వామివారి లడ్డు ప్రసాదము అందజేశారు.

# పేదలకు,అన్నార్తులకు అన్నదానం 1174 రోజులుగా అన్నదాన కార్యక్రమం

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**



వేములవాడ,జులై 13,(నిజం చెపుతాం)దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1174 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న మరియూ భీమేశ్వర ఆలయం వద్ద ఉన్న పేదలకు,అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా శ్రీ చైతన్య స్కూల్, వేములవాడ యాజమాన్యం, ఎగిన రమేష్ పద్మ దంపతులు, ఎగిన భాస్కర్ అర్చన దంపతులు, నక్క సంతోష శ్రీకాంత్ దంపతులు శాశ్వత అన్నదాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కుమారులు కోడళ్లు రామడుగు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, రామడుగు శిరీష సాయిచంద్ర దంపతులు, రామడుగు శర్వాణి రవిచంద్ర దంపతులు ఉన్నారని, అన్నదానానికి శాశ్వత సభ్యత్వం పొందే వారు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, పొలాస రాజేందర్, పాత సంతోష్, నంది సాయికుమార్, పసుల శ్రీనివాస్, శ్రీ చైతన్య స్కూల్, వేములవాడ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన్ రెడ్డి సి ఎ చార్ట్ ర్డ్ అకౌంట్ లో ఉత్తీరణ సాదించిరని గొడిశెల జితెందర్ అభినందించారు



ఇల్లంతకుంట జూలై13 (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన రైతు బిడ్డ శ్రీ చెలిమెల నర్సింహారెడ్డి - దేవేంద్ర కుమారుడు చెలిమల జనార్దన్ రెడ్డి సి ఎ చార్ట్ ర్డ్ అకౌంట్ లో ఉత్తీరణ సాదించిన సందర్భంగా పెద్దలింగాపూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీ గొడిశెల జితెందర్ గౌడ్ చెలిమెల జనార్దన్ రెడ్డి ని అభినందించి సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో మొట్టమొదటి సారిగా సి ఎ లో జనార్దన్ రెడ్డి పాసైనాడని ఓ రైతు బిడ్డ ఓ విద్యావంతుడు కావడం కన్న తల్లింతండ్రులకు గ్రామానికి గర్వకారణం అన్నారు.జనార్దన్ రెడ్డి ఇంకా ఉన్నత శిఖరాలు అవరోదించి గ్రామానికి మంచి పేరు సంపాదించి ఉన్నతస్తాయిలో ఉండాలని అన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి ట్రాక్టర్ దొంగతనికి పాల్పడిన నాలుగురు దొంగలు అరెస్ట్

**ఎసీసీ కెమెరాల ఆధారంగా దొంగల పట్టివేత.**



వేములవాడ,జులై 13,(నిజం చెపుతాం)జాన్ డీర్ ట్రాక్టర్,కల్టివేటర్(4,50,000/- రూపాయల విలువ)స్విఫ్ట్ డిజైర్ కార్, ద్విచక్ర వాహనం,05 మొబైల్ ఫోన్లు లను స్వాధీనం.నిందుతుల వివరాలు.లి1.మంధల సాయి, %ం/శీ% నర్సయ్య, వయస్సు: 26 సంవత్సరాలు,%తీ/శీ% వరదవెల్లి, %జ/శీ% బోయిన్పల్లి మండలం.లి2.మంధల వెంకటేష్, %ం/శీ% బాలయ్య, వయస్సు: 28 సంవత్సరం %తీ/శీ% వరదవెల్లి గ్రామం.లి3.మంధల వంశీ, %ం/శీ% రాజేశం, వయస్సు: 23 సంవత్సరాలు, %తీ/శీ% వరదవెల్లి, %జ/శీ% బోయిన్పల్లి మండలం. లి4.గంజాయి పోశెట్టి, %ం/శీ% రాములు, వయస్సు: 48 సంవత్సరాలు,, %తీ/శీ% మొహాలా, లోకేశ్వర్ మండలం, నిర్మల్ జిల్లా.ఈ సందర్భంగా మాట్లాడుతూవర్ధవెల్లి గ్రామానికి చెందిన సాయి, వెంకటేష్,వంశీ లు ముగ్గురు వ్యక్తులు ఆన్లైన్ బెట్టింగ్ లకు అలవాటు పడి డబ్బులు సరిపడక బోయినపల్లి మండలం రాజన్న పేట కు చెందిన ఈడుగు కనుకయ్య తన పొలంలో దున్నటానికి ట్రాక్టర్ ను పెట్టుకోగా అధి గమనించిన ముగ్గురు వ్యక్తులు అట్టి ట్రాక్టర్ ను దోంగలించి అమ్మలని నిర్ణయించుకొని రాత్రి సమయంలో ఎవరు లేనిధి చూసి ట్రాక్టర్ కు ఉన్న కేజి వీల్స్ ను అక్కడే వదిలేసి ట్రాక్టర్ కు ఉన్న కల్టివేటర్ తో సహ దొంగలించుకుని పారిపోగా ఈడుగు కనుకయ్య 02-07-2024 రోజున బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోధు చేసి ధర్యాప్తులో భాగంగా వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి ఆధ్వర్యంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్,కానిస్టేబుళ్లు కోటేశ్వర్,తిరుపతిలతో టీం ఏర్పాటు చేసి సిసి కెమెరాల ఆధారంగా నిందుతులు ట్రాక్టర్ను రాజన్నపేట నుంచి దేహశాయిపల్లి, రత్నంపేట, గుండన్నపల్లి, కోరెం, వట్టెంల, నూకలమర్రి, నర్సింగాపూర్ (చందుర్తి మండలం), మల్యాల (చందుర్తి మండలం), లింగన్నపేట (రుద్రంగి మండలం) మనాలా, భీమ్ఘల్ మరియు ఆర్మూర్ తోపాటు వివిధ గ్రామాల మీదుగా లోకేశ్వరం మండలంలోని మోడెం గ్రామానికి చేరుకొని అదే గ్రామానికి చెందిన గంజాయి పోశెట్టి, %ం/శీ% రాములు అమ్మగా అట్టి నాలుగురు నింధితులను ఈ రోజు ఉదయం అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి జాన్ డీర్ ట్రాక్టర్,కల్టివేటర్(4,50,000/- రూపాయల విలువ.) స్విఫ్ట్ డిజైర్ కార్, ద్విచక్ర వాహనం,05 మొబైల్ ఫోన్లు లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు.సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాలకు గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్ నిషేధం అని ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.దొంగలను పట్టుకోవడం లో చాకచక్యంగా వ్యవహరించిన సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్,కానిస్టేబుల్ కొటేశ్వర్,తిరుపతి లను అభినందించి రివార్డు అందజేశారు.ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ పృథ్వీధర్ గౌడ్,సిబ్బంది ఉన్నారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరు పేద కుటుంబాలకు ఇంటి నిర్మాణకి సహాయం




కల్వకుర్తి తలకొండపల్లి జులై 13 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):తలకొండపల్లి మండల కేంద్రంలో గుండెమోని బాలయ్య తండ్రి పేరు చంద్రయ్య కి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా స్టీల్ సిమెంట్, ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, వార్డ్ మెంబర్ మాజీ నూకం కోటేశ్వర్, రవికుమార్, నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడల పై దృష్టి నిలపాలి

**- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



కల్వకుర్తి జులై 13 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం):-తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డిని శాలువా పుష్పగుచ్చంతో సత్కరించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి. ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడల పై దృష్టి సారించి క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ని కోరారు. శనివారం గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసిన శివసేనారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శివసేనరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన కడ్తాల్ మండల ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు షాబుద్దీన్



కల్వకుర్తి కడ్తాల్ జూలై 13 ప్రతినిధి సిద్దిక్ (నిజం చెపుతాం ):-తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేన రెడ్డిని శాలువా పుష్పగుచ్చంతో సత్కరించిన ఎన్.ఎస్.యు.ఐ కడ్తాల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్ . ఈ సందర్భంగా యువ నాయకుడు షాబుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులకు యువకులకు క్రీడల పై అవగాహన కార్యక్రమాలు, రాష్ట్ర జాతీయ ఇంటర్నేషనల్ క్రీడాకారులకు ప్రోత్సహించాలని కోరారు. ఉత్తమ క్రీడాకారులకు ప్రభుత్వం తరఫున కావాల్సిన స్టే ఫండ్ ను కేటాయించాలని ఇతర దేశాలకు వెళ్లి క్రీడలకు పాలుపంచుకునే క్రీడాకారులకు ఉచితంగా ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించాలని షాబుద్దీన్ శివసేనరెడ్డి ని కోరారు . అదేవిధంగా గ్రామీణ క్రీడల పై దృష్టి సారించి క్రీడాకారులను ప్రోత్సహించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ని కోరారు. శనివారం గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేసిన శివసేనారెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్.యు.ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాలభైరవ స్వామి ఆలయంలో వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా విశేష పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ( నిజం న్యూస్)ఉప్పల్ హెచ్ఎంటిఏ లేఅవుట్ భగయత్ నందు స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో గత వారం రోజులుగా వారాహి మాత నవరాత్రి ఉత్సవాలు విశేష భక్తజనంతో రోజు ఉదయం సాయంత్రం పూజలు జరుగుతున్నాయి, నవరాత్రి ఉత్సవాలు ముగింపు సందర్భంగా ఆదివారం భైరవ అష్టమి సందర్భంగా ఉదయము అభిషేకాలు హెూమాలు విశేష పూజలు జరుపబడుతాయి, అనంతరము అన్న ప్రసాద వితరణ జరుపబడుతుంది ఇట్టి కార్యక్రమానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని హరహి మాత ఆశీస్సులు తీసుకొని ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆలయ కమిటీ అన్నారు

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సన్మానించిన కాంగ్రెస్ నాయకులు గరిక సుధాకర్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13,( నిజం న్యూస్ ) గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్న ను రామంతపూర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సుధాకర్, శాలువాతో సన్మానం చేశారు, టీయూఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్, తాడూరి గగన్ కుమార్ దోమటి కిరణ్ ఎరువ అశోక్ పాల్గొన్నారు

# ఒకే వ్యక్తికి బినామీలపై ఉన్న ఏజెన్సీలను రద్దు చేయాలి




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 13, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఏఐటీయుసీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఓమయ్య మాట్లాడుతూ ఒకే వ్యక్తికి బినామీలపై ఉన్న ఏజెన్సీలను రద్దు చేయాలని కోరారు. ఒకరిద్దరు అవలంబిస్తున్న చర్యల వల్ల ప్రభుత్వానికే కాకుండా మధ్యాహ్న భోజన కార్మికులందరికీ చెడ్డ పేరు వస్తుందని, ఇది రాబోయే కాలంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకే ప్రమాదకరంగా ఉందని అన్నారు.

# రైలు కింద పడి హెూంగార్డ్ ఆత్మహత్య



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 13, (నిజం చెబుతాం):-నిజామాబాద్ కమిషనరేట్ హెూంగార్డు సంపత్ (43) ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే స్టేషన్ సమీపంలోని రైలు కింద పడి సూసైడ్ చేసుకున్నాడు. శనివారం వేకువజామున విధులకు వెళ్తున్నానని ఇంట్లో వారికి చెప్పి బయటకు వచ్చిన సంపత్ 4 గంటల ప్రాంతంలో ఎక్స్ప్రెస్ రైలు కిందపడి బలవన్మరణం చెందాడు. ఎల్లమ్మగుట్టకు చెందిన సంపత్ కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. రైల్వే ఎస్సై సాయి రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పారదర్శకంగా 'మహిళా శక్తి' లబ్ధిదారుల ఎంపిక - కలెక్టర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 13, (నిజం చెబుతాం):-నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం మహిళా శక్తి కార్యక్రమంపై జిల్లా, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులకు, డీపీఎంలు, ఏపీఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కార్యక్రమం ఉద్దేశ్యాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరిస్తూ, మహిళలను ఆర్థికంగా మరింత ప్రగతిబాటలో పయనింపజేయాలనే సంకల్పంతో ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరించిన స్వర నృత్య విభావరి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13,( నిజం న్యూస్ )ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నాట్య గురువు తేజస్విని కలగా , సంగీత గురువులు రజిని వాచస్పతి బృందం "స్వర నృత్య విభావరి" ఎంతగానో అలరించాయి. రజని వాచస్పతి శిష్యలు త్రిశతి, శ్రీనిధి, ఆనర్ఘ్య, అనన్య, మయూఖ, స్నేహ, ప్రణతి, హృతిక, సంజన, వైష్ణవి మొదలైనవారు సంగీత ఆలాపన చేసారు వీరికి అనిల్ తబలా పై సహకరించారు. తేజస్విని శిష్య బృందం కుమారి సునీతి , స్నిగ్ధ, షణ్ముఖి, తన్విక, హీరా, రిత్విక, శ్రీ లేఖ్య, అద్విక, విశేత, వైష్ణవి మొదలైన వారు తాండవ నృత్యకారి, మూషిక వాహన, తక్కువేమి మనకు, జతిస్వరం, వెంకటాచలానిలయేహ్, చేరి యశోదకు, కులుకగా నడవరో మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

## టి ఎక్స హాస్పిటల్స్ హైదరాబాద్‌లో హిరాయామా డిసీజ్ రోగిపై విజయవంతమైన సర్జరీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ( నిజం న్యూస్ ) టీ ఎక్స హాస్పిటల్స్, హైదరాబాద్‌లో హిరాయామా డిసీజ్ ( హెచ్డి )తో బాధపడుతున్న రోగికి విజయవంతంగా సర్జరీ చేయబడింది. మొదటిసారిగా ఈ అరుదైన న్యూరాలాజికల్ చికిత్స విదానాన్ని 1959 లో కనుకొనబడింది , చికిత్సలో ఈ మైలురాయి ఒక పెద్ద పురోగతిని సూచిస్తుంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న రోగులకు కొత్త ఆశను అందిస్తుంది.టీ ఎక్స్ హాస్పిటల్స్‌లో, న్యూరో సర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జాల నేతృత్వంలో, అనస్థటిస్ట్ డా. సందీప్ కుమార్, మరియు నిర్వహణ బృందం డా. కీర్తికర్ రెడ్డి, డా. దీపక్ రాజు, మరియు మిస్టర్ రవీంద్ర రెడ్డి సహకారంతో సర్జరీ విజయవంతంగా నిర్వహించబడింది. సెర్వికల్ స్పైన్లో కాంప్రెషన్ తగ్గించడానికి ఆధునిక పద్ధతులను ఉపయోగించి ఈ సర్జరీ జరిగింది.డా. నరేష్ కుమార్ మాట్లాడుతూ, “హిరాయామా డిసీజ్ చేతుల మరియు మణికట్టు కండరాల బలహీనతను కలిగించే పరిస్థితి, ఇది సాధారణంగా వయస్సుతో పురోగమిస్తుంది. ఇది ప్రధానంగా 20 ఏళ్ల వయసు ఉన్న పురుషులను ప్రభావితం చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ హిరామయ కేసులు తక్కువ గా నివేదించబడ్డాయి, హిరాయామా డిసీజ్ ఆసియా దేశాల్లో ఎక్కువగా కనిపిస్తుంది” అన్నారు.హిరాయామా డిసీజ్ కు లోబడిన వారికి మెడ భాగాన వెన్నుముక లో లోపం వస్తుంది , డైనమిక్ నెక్-ఫ్లెక్షన్ ఎం ఆర్ ఐ హిరాయామా డిసీజ్‌ను నిర్ధారించడానికి కీలకంగా ఉంటుంది, ఎందుకంటే ఇది సెర్వికల్ కార్డుకు జరుగుతున్న కాంప్రెషన్‌ను మరియు డ్యూరల్ సాక్ గట్టిగా ఉండడం వల్ల సమస్యను ఎక్కువగా కలిపిస్తుందిమీడియా సమావేశం లో టి ఎక్స్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ వొద్నాలా డా. నరేష్ కుమార్ రోగి చాలా బాగా కోలుకొని, ఎటువంటి లోపం లేకుండా కోలుకున్నారని తెలియజేశారు. ఈ విజయవంతమైన సర్జరీ రోగి యొక్క లక్షణాలను తగ్గించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో హిరాయామా డిసీజ్ చికిత్సలకు ఒక ప్రామాణికంగా నిలుస్తుంది. %ఀ% హాస్పిటల్స్ ఈ వ్యాధి యొక్క మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా మరింత సమర్థవంతమైన చికిత్సలను అందించడానికి మార్గం సుగమం చేస్తుంది, హెచ్ డి రోగుల జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

## పద్మశాలి సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13,( నిజం న్యూస్ ) శ్రీ భావనఋషి వెల్ఫేర్ అసోసియేషన్ పద్మశాలి టౌన్షిప్ నూతనంగా బాలట్ పద్ధతి ద్వారా ఎన్నికైన ప్యానెల్ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని ఏ ఎస్ రావు నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ లో ఉన్న పారిశుధ్య సమస్యలూ స్ట్రీట్ లైట్, సెంట్రల్ లైటింగ్ సమస్యలపై విన్నవించుకోవడం జరిగింది ఎమ్మెల్యే తక్షణం స్పదించి సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాలనీ సంక్షేమానికై తాము ఎల్లవేళలా సహాయ పడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి , మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి టౌన్షిప్ ప్రెసిడెంట్ ఎం నరేంద్ర రెడ్డి, హోనరరీ ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాము, జనరల్ సెక్రటరీ నామాల సుగుణేశ్వర్, ట్రెజరర్ సదానందం గౌడ్ మాదిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ లత నర్సింహ, శివా రెడ్డి కుమార స్వామి, పరమేశ్ , అఖిల్ రామన్న అంద్రూస్ శ్రావణ్ రవి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాచం సత్యనారాయణ గుప్త చేతుల మీదుగా ఉద్యమ నాయకురాలుగా సర్టిఫికెట్ అందుకున్న సంధ్యారాణి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ( నిజం న్యూస్) ఉప్పల్ డివిజన్ మల్లి దశ ఉద్యమకారులలో మహిళ ఉద్యమకారులు తునికి సంధ్యారాణికి వీత్రి ఛానల్ అధినేత డాక్టర్ కాంచన సత్యనారాయణ గుప్తా చేతుల మీదుగా ఉద్యమ నాయకుడుగా గుర్తింపు సర్టిఫికెట్ను అందుకున్నారు,ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల కోసం కొట్లాడిన ఉద్యమకారులకు తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఎలాంటి గుర్తింపు లేదు, ఇప్పటికైనా ఈ ప్రభుత్వము ఉద్యమకారులను గుర్తించి ఉద్యమకారులకు సహాయం చేస్తామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని తొందరగా ఉద్యమకారులకు అందేటట్టు చూడాల్సిందిగా మనవి చేస్తున్నాను అన్నారు,

## ముఖ్యమంత్రి పెద్దన్నగా చెప్పుకుంటున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కక్కుర్తే రేవంత్ రెడ్డి పదవికి గండం వైయస్సార్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ( నిజం న్యూస్ ) పర్వతాపూర్ వివాదాస్పద స్థలాలు 2008లోనే కాంగ్రెస్ పాలనలో క్రమబద్ధీకరణకు ఎన్వోసీలు ఇచ్చిన రెవెన్యూ యంత్రాంగం ఇప్పుడు సీలింగ్ ల్యాండ్ అంటూ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాజకీయ వేధింపులు, కాంగ్రెస్ పార్టీలో చేరాలని కార్పోరేటర్లను ఎంపిక చేసుకొని మరీ కూల్చివేతలుకాంగ్రేస్ నాయకుల కొమ్ముకాస్తున్న అధికారులుప్రజాపరిపాలన పేరుతో పేద ప్రజల ఆస్తులను కొల్లగొట్టుతున్న ముఖ్యమంత్రి బంధువులు కమీషన్ల కక్కుర్తి గా పేరొందిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని కట్టడి చేయకపోతే ఆరు నెలల్లో రేవంత్ రెడ్డి తన గొయ్యిని తానే తొవ్వుకునుడు ఖాయం,మేడ్చల్ జిల్లా ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పర్వతాపూర్ లో సర్వే నంబర్ 1 లో పేద ప్రజలకు చెందిన కూల్చివేసిన ఇండ్లను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అన్ని అనుమతులూ తీసుకున్న ఇండ్లను రెవిన్యూ యంత్రాంగం దారుణంగా కూల్చివేయడం సహించరాని విషయమన్నారు. గతంలో ఇదే రెవిన్యూ అధికారులు పర్వతాపూర్ స్థలాలను క్రమబద్ధీకరణ చేసి ఇప్పుడు కూల్చివేతలకు రావడం లో అంతర్యమేమిటని సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు. కమీషన్లకు కక్కుర్తి పడిన మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ లో చేరని కార్పోరేట్లను టార్గెట్ చేసుకొని మరీ ఎంపిక చేసుకొన్న ఇళ్లను కూల్చివేసారని ఆయన మండిపడ్డారు. పర్వతాపూర్ సర్వే నంబర్ 1లో 30 ఏండ్ల కిందటే ప్లాట్లు కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకున్న వాటిని 2008లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంమే క్రమబద్ధీకరణ చేసిందని సుదర్శన్ రెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కి చిత్తశుద్ధి ఉంటే రెవెన్యూ అధికారులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడంతోనే మున్సిపల్ పర్మిషన్ తీసుకొని లోన్లు తీసుకుని నిర్మించుకున్న ఇండ్లను కూల్చివేసిన అధికారులను సస్పెండ్ చేయాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా పాలన పేర పేద ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం సామూహిక దాడులకు పాల్పడుతుందనడానికి పర్వతాపూర్ కూల్చివేతలే నిదర్శనమని ఆయన అన్నారు. ఇక రేవంత్ రెడ్డి సర్కార్ మరో ఆరు నెలల్లో ముగింపు పలకడం ఖాయమన్నారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి తగిన మూల్యం చెల్లించక తప్పదని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.

## కేజీబీవీ పాఠశాల ప్రారంభించక పోతే ఆమరణ నిరాహార దీక్షకైనా సిద్ధం- బిఆర్ఎస్ మండల నాయకులు





కడ్తాల్ జులై 13 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- కడ్తాల్ మండల కేంద్రంలో కేజీబీవీ ఆశ్రమ పాఠశాలను ప్రారంభించాలని నిరసిస్తూ నిరాహార దీక్షకు పిలుపునిచ్చిన కడ్తాల్ మండల బిఆర్ఎస్ పార్టీ. 2024 -25 విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు అయిపోవస్తున్న విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా పాఠశాల ప్రారంభానికి నిర్లక్ష్యం వహిస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణ రెడ్డి కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేసే విధంగా నిరాహార దీక్ష చేపట్టడానికి అన్ని సిద్ధం చేసుకున్న పార్టీ కార్యక్రమాన్ని పోలీసుల సహాయంతో భగ్నం చేయడం జరిగింది. ఇలాంటి దుశ్చర్యలు ప్రజాస్వామ్య దేశంలో చేయడం అమానుషమని పార్టీ నాయకులు కార్యకర్తలు మండిపడ్డారు.దేశంలో యువత చదువుకుంటేనే దేశం ముందుకు వెళుతుంది ఆ విషయాన్ని మరిచి కడ్తాల్ మండలంలోని కేజీబీవీ పాఠశాలను ఎందుకు ప్రారంభగించకుండా మరిచిపోయారో అర్థం కావడం లేదని తెలిపారు. రంగారెడ్డి జిల్లా జనరల్ బాడీ మీటింగ్ లో కూడా పాఠశాలలో నెలకొన్న విద్యుత్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోయి వెంటనే అప్పటి జడ్పీటీసీ దశరథ్ నాయక్ పరిష్కరించడం కూడా జరిగింది. విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయం చేస్తున్న ఈ కాంగ్రెస్ నాయకులకు రాబోవు కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. విద్యార్థుల పక్షాన రాజ్యాంగబద్ధంగా శాంతియుతంగా నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి మా నాయకులను పోలీస్ వారితో కట్టడి చేయించడం అరెస్టులు చేయడం తగదని తెలిపారు. అదేవిధంగా నిరాహార దీక్షకు పూనుకున్నటువంటి విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి 17 తారీకు ప్రారంభిస్తారని ఆకాశ రామన్న వార్తలు పంపించారు ఆ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ కడ్తాల్ మండల శాఖ ఆహ్వానిస్తుందని తెలిపారు 17వ తేదీ నాడు ప్రారంభించక పోతే ఈ ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని వీలైతే విద్యార్థుల గురించి ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి మా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విద్యార్థుల భవిష్యత్తు గురించి వెనకాడ భోమని తెలియజేశారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కార్పొరేట్ పాఠశాలల మీద ఉన్న మక్కువ ప్రభుత్వ పాఠశాలల మీద లేదని ఎద్దేవా చేశారు.గత ప్రభుత్వం మండలానికి మూడు కోట్ల యాభై లక్షలతో కేజీబీవీ పాఠశాలను మంజూరు చేసిందని తెలిపారు.. ప్రారంబానికి సిద్ధంగా ఉన్న పాఠశాలను ప్రారంభించకుండా రాజకీయ చదరంగం ఆడుతున్నారని తెలిపారు. నిజంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యేకు విద్యార్థుల పై ప్రేమ ఉంటే వారి భవిష్యత్తు గురించి ఆలోచించి 17వ తేదీన కచ్చితంగా పాఠశాలను ప్రారంభించి వారి గౌరవాన్ని నిలబెట్టుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరమేష్,పిఏసిఎస్ చైర్మన్ వెంకటేష్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్,వైస్ ఎంపీపీ ఆనంద్ ,మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహ రెడ్డి, యాదయ్య, సులోచన,సాయిలు, పూజ దేవా, మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపిటిసిలు గోపాల్ ప్రియ రమేష్ నాయకులు నరసింహ లాయక్,అలీ, రమణ, వెంకటేష్ సురేష్,లింగం, కొట్య, శ్రీను,పాండు, రమేష్, మహేష్, కిషన్,రాజు,జగన్,మోబిన్, అంజిత్, తిరుపతి,వినోద్, యాదగిరి,రతన్, వినోద్, రామకృష్ణ,బాబా,దాస్య, కృష్ణ, రాజు, వెంకటేష్,కృష్ణ,మహేష్, శ్రీకాంత్,అంజి, చందు, యాదగిరి,గణేష్, శివ,లచ్చిరాం, చెన్నయ్య స్థానిక నాయకులు విద్యార్థి విభాగం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

**- జూలై 19 నుండి 27 వరకు వెల్దండ మండలం కేంద్రంలోని ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు.**



కల్వకుర్తి వెల్దండ జులై 13 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదగా ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ చేశారు .వెల్దండ మండల కేంద్రంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత ప్రజలు అందరూ ఈనెల జూలై 19 నుండి 27 వరకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రముఖ కంటి వైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు,కంటి శుక్లాలకు సంబంధించిన సర్జరీలు కూడా చేయబడును అని ఈ కంటి వైద్య శిబిరం వెల్దండ మండల కేంద్రంలోని ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్ నందు వెల్దండ,కల్వకుర్తి మెయిన్ రోడ్డు నిర్వహిస్తున్నమని, నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి కూడా పాల్గొనడం జరిగింది. వీరితో పాటు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్,బీసీ సెల్ నాయకులు సైదులు,ఎస్సీ సెల్ నాయకులు శేఖర్,యువజన కాంగ్రెస్ నాయకులు బాలరాజు,అంజి,మరియు మాజి సర్పంచ్ లు పంతుల,లక్ష్మణ్ నాయక్,నరేందర్ గౌడ్,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,వెంకట్ నాయక్,వెంకట్రాం,యాదగిరి,జయంత్ రెడ్డి, గణ్య నాయక్,నగేష్,నారాయణ,ఉపేందర్,అల్లజీ,మల్లేష్,వెంకటేష్,లక్ష్మణ్,శ్రీను,రఘు,రాజు, మల్లయ్య,కౌండల్ యాదవ్,రమేష్ నాయక్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె కృష్ణారెడ్డి కి నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ( నిజం న్యూస్) సైనిక్ పూరి లో జరిగిన కుషాయిగూడ వాస్తవ్యుడు, వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ పల్లె కృష్ణారెడ్డి దశదిన కర్మకు హాజరై నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

## మద్దునూరు గ్రామంలో మండల అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శ



బుగ్గారం జూలై 13 (నిజం చెపుతం) జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలైన పులి మంజుల గారి తల్లి స్వర్గస్తులైన ది అని తెలుసుకొని వారి కుటుంబాన్ని బుగ్గారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల సుభాష్ పరామర్శించి .వారి కుటుంబానికి 5000? రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఆయన వెంట గ్రామ సర్పంచ్ బత్తుల తిరుపతి యూత్ కాంగ్రెస్ నాయకులు గజ్జల రాజు గజ్జల సతీష్ గజ్జల విజయ్, హమాత్ ఖాన్, శంషొద్దిన్,కుంట మహేష్ గాజుల రవి పులిరోహన్ ఇట్ట లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు రాణి రెడ్డికి ఉద్యమకారుల సర్టిఫికెట్ను అందజేసిన ప్రొఫెసర్ కోదండరాం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూలై 13, ( నిజం న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకురాలు రాణిరెడ్డి కి ఉద్యమ కారుల సర్టిఫికెట్ ను అందజేసిన ప్రొపెసర్ కోదండరాం, %ఎ%3 ఛానల్ అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం లో ప్రొపెసర్ కోదండరాం తదితరులు పాల్గొన్నారు,

## ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లోకి మార్చాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 13 (నిజం న్యూస్) ఎన్నికల మైనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా అభయహస్తం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 15న రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వోలకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కేంద్రంలోని సిటిజన్ క్లబ్ లో శుక్రవారం జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్, జిల్లా మత్స్యశాఖ సంఘం అధ్యక్షుడు కాంతు కుమార్ లు ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ముదిరాజులను బిసి-డి గ్రూపు నుండి బీసీ ఏలోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ముదిరాజులకు ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు నగదు బదిలీ చేస్తే ముదిరాజులకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.చెరువులు,కుంటలను ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని కోరారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లోఅప్పిరెడ్డి పల్లి రాముగురు మెస్త్రిమొగులప్ప,ముదుమాల్ భీమా శంకర్,ఓంప్రకాశ్,జాజాపూర్ నీలి అర్వింద్, పళ్ళ రాజు,బోకుల రాజు, కొనన్గేరి జనార్దన్,ఓబులాపురం తిరుపతి,గోవింద్ గెరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబా రామలింగేశ్వర స్వామి ఆలయం పాలకవర్గం ప్రమాణ స్వీకరణ



కల్వకుర్తి వెల్దండ మండలం జులై 13 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):వెల్దండ మండలం పరిధిలోని గుండాల గ్రామ పంచాయతీలో గల అంబా రామలింగేశ్వర స్వామి ఆలయం పాలకవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి , ఏఐసీసీ మెంబర్ వంశీచంద్ రెడ్డి , పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్ మెంబర్ బాలాజి సింగ్ , వెల్దండ %ఽ% కల్వకుర్తి మండలాల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.